సంపుటం 12 సంచిక 343

రిజిస్టర్ నం. H 45; స్థాపితము 1925

# గోలకొండపత్రిక

8-12-1959 హైద్రాబాదు. మంగళవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

4 పేజీలు
7 నయాపైసలు

### కాగితపు మిల్లు యంత్రాల తయారీ

కొత్తఢిల్లీ, డిసెం 7

కాగితపు మిల్లుల యంత్రాలను పూర్తిగా మన దేశంలోనే ఉత్పత్తి చేసేందుకు భారత ప్రభుత్వము నాలుగు స్కీములను ఆమోదించినది.

పరిశ్రమల మంత్రి మనుభాయిషా లోకసభలో ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

పన్‌గార్కర్ చేసిన ప్రశ్నలకు జవాబిస్తూ ఇంతకు పూర్వం ఈ యంత్రసామగ్రి ఉత్పత్తికై నాలుగు స్కీములను ప్రభుత్వం మంజూరు చేసినదని అన్నారు.

### రాజ్యాంగపు 8వ సవరణ బిల్లు

కొత్తఢిల్లీ, డిసెం 7

రాజ్యాంగపు 8వ సవరణ బిల్లును నేడు రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

షెడ్యూల్డు తెగలు మరియు కులాల వారికి మరో పదిసంవత్సరాల కాలానికి పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలందు సీట్లను రిజర్వు చేయుటకై ఉద్దేశింపబడిన ఈ బిల్లుకు అనుకూలముగా సభలోగల 169 మంది సభ్యులు ఓటు చేశారు.

# భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లుపై సెలెక్టుకమిటీ నివేదిక

## ఐ.ఎన్.టి.యు.సి వార్షిక మహాసభ

### వచ్చే ఫిబ్రవరి 18 నుండి 22 వరకూ హైద్రాబాద్‌లో

హైద్రాబాద్, డిసెం 7

1960 ఫిబ్రవరి 18 నుండి 22వరకూ యిక్కడ జరగనున్న భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు వార్షిక సమావేశాన్ని జయప్రదము చేయడానికి తోడ్పడవలసిందిగా వివిధ ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు ఐ.ఎన్.టి.యు.సి. హైద్రాబాద్ శాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఈ మహాసభ నిమిత్తము ప్రారంభమైననిధికి విరివిగా విరాళాలివ్వవలసిందిగా ఆయన ఐ.ఎన్.టి.యు.సి. వారందరికీ విజ్ఞప్తి చేశారు. ఆ మహాసభకు రు. 50,000 అవసరమని ప్రతి కార్మికుడూ అర్ధరూపాయి యివ్వాలనీ ఆయన అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులందరి సమావేశములో ప్రసంగిస్తూ అన్నారు.

దేశమంతటనుండీ సుమారు 5,000 మంది ప్రతినిధులు, అంతర్జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు 400 మంది యీ మహాసభకు హాజరుకాగలరని ఆశించబడుతున్నది.

సర్‌సిల్క్ ఫ్యాక్టరీ యజమానుల కార్మిక విధానాన్ని విమర్శిస్తూ సమావేశము ఒక తీర్మానాన్ని ఆమోదించినది. "నిరసనదినం" జరపాలని నిర్ణయించబడినది.

### కేంద్ర డ్రగ్సు శాసనం తెలంగాణకు వర్తింపు

వచ్చే జనవరి 1 నుండి

హైద్రాబాద్, డిసెం 7

ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులోఉన్న కేంద్ర డ్రగ్సు చట్టం 1960 జనవరి 1 నుండి తెలంగాణకు కూడా వర్తిస్తుంది.

ఈ చట్టప్రకారం ఏ డ్రగ్గిస్టుకూడా యికముందు అనాసిన్, ఆస్ప్రో, సైబిజాల్‌లాటి మందుల్ని కూడ డాక్టర్ రెప్పనిదేఅమ్మరాదు. మందుల కల్తీని నిరోధించడమే యీ చట్ట ఆశయం.

### తెలంగాణ మహాసభ

డిసెంబరు 12, 13 తేదీలలో

రాజా ప్రతాపగిరిజ్జీ కోఠీలో

హైద్రాబాద్, డిసెం 7

తెలంగాణ మహాసభ తృతీయమహాసభ డిసెంబర్ 12, 13 తేదీలలో సుల్తాన్‌బజార్‌లోని రాజా ప్రతాపగిర్జీకోఠీలో జరుగుతుంది.

హైద్రాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీ గులాం మహ్మద్‌ఖాన్ లోడి అధ్యక్షత వహిస్తారు.

డిసెంబర్ 12వ తేదీ ఉదయం 9-30 నుండి చర్చలు ప్రారంభమవుతాయి. సాయంత్రం 5 గంటలకు మహాసభకు శ్రీ గులాం పంజాతన్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడుమనోహర్ సింగ్‌జీ ఇంట ఆహ్వానసంఘ కార్యాలయం పనిచేస్తున్నది.

### పౌర సమితినుండి 20 మంది రాజీనామా

హైద్రాబాద్, డిసెం 7

పౌర సమితి అధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు (ఎం.ఎల్.ఏ.) రాజకీయ పార్టీలతో పొత్తుపెట్టుకొంటున్నాడని ఆరోపిస్తూ ఉపాధ్యక్షుడు శ్రీ కిషన్‌లాల్, కార్యదర్శులు శ్రీ టి. గోవిందసింగ్, హఫీజుద్దీన్, కోశాధిపతి శ్రీ రంగనాథన్ చౌదరితో సహా సమితిసభ్యులు 20 మంది రాజీనామాయిచ్చారు.

పౌరసౌకర్యాలనిమిత్తం రాజకీయ ప్రమేయంలేని ప్రాతిపదికపై యీ సమితి యిటీవల యేర్పడినదని శ్రీ గోవిందసింగ్ పేర్కొన్నారు. కాని అధ్యక్షుడు సోషలిస్టు పార్టీతో సంబంధంపెట్టుకొని వారేర్పాటుచేసే చైనా వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు ఆయన ఆరోపించారు.

### ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు అధ్యక్ష ఉపాధ్యక్షుల రాజీనామా

హైద్రాబాద్, డిసెం 7

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశంపై ఆదిలాబాద్‌జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ రంగారావు పల్సీకర్, ఉపాధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు అన్నాజీ తమ పదవులకు రాజీనామాలను జిల్లా కలెక్టర్‌కు పంపించారని తెలుస్తున్నది.

పార్టీ విప్‌ను ధిక్కరించి అధికార అభ్యర్థిని ఓడించి శ్రీ రంగారావు అధ్యక్షుడుగా ఎన్నికైనారు. శ్రీ అన్నాజీ ఉపాధ్యక్షుడపదవికి కాంగ్రెసు అభ్యర్థి కాదు.

**అఫీసు మార్పు!**

ది హైదరాబాదు ఉన్ని పారిశ్రామిక కేంద్ర సహకార సంఘము, లిమిటెడ్ నెం. 3-4-248, కాచిగూడ, హైద్రాబాదు అని వ్రాయవలెను.

### చైనాతో వచ్చిన సరిహద్దుపేచీ

పరిష్కారానికి సంప్రదింపుల పద్ధతిని ఇండియా వదలరాదని

శ్రీ గోపాలన్

సూరత్, డిసెం 7

సంప్రదింపులద్వారా సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవాలనే భారతప్రభుత్వ విధానాన్ని చైనాతో వచ్చిన వివాదం విషయంలోగూడ అనుసరించాలని కమ్యూనిస్టు నాయకుడు ఎ. కె. గోపాలన్ యిక్కడ అన్నారు.

గతరాత్రి బహిరంగసభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ మరియు గోవాతో గల సరిహద్దు పేచీలలో మన ప్రభుత్వము యిదే పద్ధతిని అనుసరిస్తున్నదని గోపాలన్ అన్నారు.

చైనాతో వచ్చిన వివాదంలో భారత కమ్యూనిస్టులు చేపాధిమానాన్ని కలిగిలేదనడం సరికాదని భారత దేశంపైజరిగే ఏ దురాక్రమణనైనా యితర పార్టులవలెనే కమ్యూనిస్టులు ఎదిర్కొగలరని తెలిపారు.

### చైనాను ఇండియా ఎదిర్చగలరు

దురాక్రమణను సహించేదిలేదని

గాడ్గిల్

చండీగఢ్, డిసెం 7

భారతదేశానికి దురాక్రమణ కాంక్షలేదు. తనపై ఏదేశమైనా దురాక్రమణకుదిగితే అది యెంత బలవత్తరమైనదైనప్పటికి ఇండియా దాన్ని యెదిర్కగలదు. అని పంజాబ్ గవర్నర్ ఎన్. వి. గాడ్గిల్ అన్నారు.

ఎన్.సి.సి. దినోత్సవ సందర్భంగా యేర్పాటు చేయబడిన పరేడ్‌లో మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలలో భారతదేశం ప్రపంచశాంతికి చాలా దోహదంచేసినదని చైనా మన పట్ల చెడుగా ప్రవర్తిస్తున్నా మనం దానికి సమితిలో సభ్యత్వం ఇప్పించడానికి కృషి చేస్తున్నామని గాడ్గిల్ అన్నారు.

## చైనా సామ్రాజ్యవాద నిరోధానికి కృషి

### ఆసియా రాజ్యాలచే నైతికంగా ఒత్తిడిని తెప్పించాలని జనసంఘం

సూరత్, డిసెంబర్ 7

చైనారాజ్య విస్తరణ కాంక్షవల్ల భారత ఉత్తరసరిహద్దులలో ఏర్పడిన క్లిష్టతను ఖచ్చితమైన విధానాన్ని అనుసరించడం ద్వారా భారత ప్రభుత్వం ఎదుర్కొనాలని అఖిలభారతజనసంఘ కార్యవర్గం నేడు అభ్యర్థించినది.

చైనా దురాక్రమణను భారతప్రభుత్వం ఎదుర్కోవాలని కోరుతూ ఈ కార్యవర్గం ఆసియాస్వతంత్రరాజ్యాల అభిప్రాయాన్ని చైనా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కేంద్రీకరింపచేసి భారత ప్రభుత్వం చైనాపై నైతికంగా ఒత్తిడి తేవాలని యునైటెడ్ ఫ్రంట్‌ను సిద్ధంచేయాలనిసూచించినది.

నిన్నటినుండి ఇక్కడ సమావేశమవుతున్న జనసంఘ కార్యవర్గము ఇండో-పాక్ సంబంధాలు, కాశ్మీర్ సమస్య, బొంబాయి రాష్ట్ర విభజన, పశ్చిమ బెంగాల్‌లో తమపార్టీ కార్యకార్యకర్తల ఎలెక్షన్‌ను గూర్చి తీర్మానాలు చేసినది. ఇండియా - పాకిస్తాన్‌లు సమష్టి [illegible], ఒప్పందాన్ని చేసుకొనడం కూడా అన్నది.

### కమ్యూనిస్టులసభలో గల్లంతు

300 మంది ప్రదర్శన, ముగ్గురి అరెస్టు

కొత్తఢిల్లీ, డిసెంబర్ 7

ఇక్కడికిచేరువలోగల సబ్‌ఖర్‌గర్‌లో కమ్యూనిస్టులు ఏర్పరచినసభలోగందర్గోళం కల్పించబడినది. కాంగ్రెస్, పి.ఎస్.పి; జనసంఘకార్యకర్తలుప్రదర్శనల జరిపి గోలను రేత్తించారు. సబ్‌ఖర్‌గర్ పారిశ్రామిక ప్రాంతములో ఈ సభ ఏర్పాటు చేయబడినది. 300 మంది కాంగ్రెస్ తదితర కార్యకర్తలు ప్రదర్శనల జరిపారు. ఈ గోలలో కొందరికి గాయాలు తగిలాయటగూడ సభను చెదరగొట్టడానికి రాళ్ళు రువ్వబడినవి. పోలీసులుపచ్చిముగ్గురినిఅరెస్టు చేసి శాంతి నెలకొల్పారు. ఆ తర్వాత సభ జరిగింది.

### దక్షిణాఫ్రికా గవర్నర్ జనరల్

ప్రిటోరియా, డిసెం 7

కీర్తిశేషులు డైర్నెస్ట్ జాన్‌సన్ స్థానేదక్షిణాఫ్రికాగవర్నర్ జనరల్‌గా న్యాయశాఖామంత్రి చార్లెస్ రాబర్ట్సు స్వాస్సు నియమింపబడినాడు.

### రైల్వేలకు ఇతోధిక స్వయం సమృద్ధి

మూడవ ప్రణాళికలో

చాలామేరకు దిగుమతుల తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 7

రైల్వేలకు కావలసిన సామగ్రులలో చాలాభాగం యిటీవల కొంతకాలంగా భారతదేశంలోనే తయారవుతున్నదని తృతీయ ప్రణాళికాకాలంలో యిందుకు సంబంధించి దిగుమతులను మరింతగా తగ్గించుకోడానికి వీలు కలుగగలదని, రైల్వేల ఉపమంత్రి, శ్రీ ఎస్.వి. రామస్వామి, న్యూఢిల్లీలో సమావేశమైన ఇండియన్ రైల్వేల పరికరాల కొనుగోలు సలహా సంఘం సమావేశంలో తెలియపరిచారు. రానున్న కొంది సంవత్సరాలలో డీసెల్-ఎలెక్ట్రిక్ యింజన్లూ, వాటి విడిభాగాలూ, విద్యుచ్ఛక్తి సహాయంతో సిగ్నలు పరికరాలూ, షాక్ ఎబ్జార్బర్లూ, రోలర్ బేరింగులూ, దేశంలోనే తయారవడానికి ఎక్కువ అవకాశాలు కలవనీ, రైల్వేలకు కావలసిన వాటిలో కొన్నింటిని హెచ్చుగా దేశంలోనే తయారు చేసుకోవలసి వున్నదనీ, దేశంలోని జాతీయ పరిశోధనాసంస్థల కృషి ఫలితాలను దేశీయ పరిశ్రమలవారు లాభసాటిగా విని యోగించుకోవలసి వున్నదని కూడా శ్రీ రామస్వామి అన్నారు.

### కొల్హాపురంలో కోళ్ళప్రదర్శన

హైద్రాబాద్, డిసెం 7

బొంబాయిరాష్ట్ర పౌల్ట్రీఅసోసియేషన్ 28 వ. వార్షికకోళ్ళప్రదర్శన 1960 జనవరిలో కొల్హాపురంలో జరుగగలదని బొంబాయి రాష్ట్ర పౌల్ట్రీ అసోసియేషన్, పూనా 3, గౌరవ కార్యదర్శి తెలియజేస్తున్నారు.

స్వచ్ఛమయిన జాతిపక్షులు లేక ఆఖరికి మిశ్రమజాతి పక్షులయినా సరే కలవారు యీ ప్రదర్శనలో పాల్గొనవచ్చు. ఎంట్రీ ఫారాలను, సమాచారాన్ని 1. బొంబాయి రాష్ట్ర పౌల్ట్రీ డెవలప్‌మెంటు ఆఫీసరు, పూనా 3, నుంచి, 2. ఇన్‌చార్జి వ్యవసాయాధికారి, గవర్నమెంటుపౌల్ట్రీ బ్రీడింగు స్టేషన్, కొల్హాపురము నుంచి పొందవచ్చును.

### వరకట్న నిషేధబిల్లు

కొత్తఢిల్లీ, డిసెంబరు 7

లోకసభ వరకట్న నిషేధబిల్లు నేడు అసంపూర్తి చర్చను జరిపినది.

## అందచేయడానికిగడువు మార్చి వరకు పొడిగింపు

### రాష్ట్రశాసనసభ శీతకాల సమావేశప్రారంభం

హైద్రాబాద్, డిసెం 7

భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లుపై రాష్ట్ర ఉభయ సభల సంయుక్త సెలక్టు కమిటీ తన నివేదికను అందచేయడానికి 1960 మార్చి 31 వ తేదీవరకు గడువును పొడిగిస్తూ నేడు ప్రారంభమైన రాష్ట్రశాసనసభ చలికాలపు సమావేశంలో ఒక ప్రతిపాదన ఆమోదించబడినది.

ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన రెవెన్యూమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి సెలక్టు కమిటీ తన పనిని పూర్తి చేయటానికి మరికొంత వ్యవధి అవసరమని అందుకే ఈ ప్రతిపాదన చేయవలసి వచ్చినదని తెలిపారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు దీనిపై మాట్లాడుతూ భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లును శాసనం చేయడంలో అనవసరమైన జాప్యం చేయబడుతున్నదని ఈజాప్యం భూస్వాములు తప్ప మిగులు భూముల అమ్ముకొనడానికి కావలసిన అవకాశాన్ని ఇస్తున్నదని అన్నారు. సెలక్టు కమిటీ నివేదికను అందచేయడానికి వ్యవధిని ఒక సెలకన్నా ఎక్కువ పొడిగించడము తగదని ఈ బిల్లును శాసనముచేసే పనిని త్వరగా ముగించడానికి సభ ప్రత్యేక సమావేశాన్ని జరుపడము తగునని వీరు సూచించారు.

చర్చలో జోక్యము కలిగించుకొంటూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ బిల్లును ఆమోదించడములో ఆలస్యము చేయడము ప్రభుత్వ అభిమతం కాదని సెలక్టు కమిటీ సభ్యులు రాష్ట్రమంతటా తిరిగి ఈ బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించదలుస్తున్నారని సెలక్టు కమిటీ తన పర్యటనా కార్యక్రమాన్ని ఇంకా ముగించనందున రిపోర్టు అందచేయుటకై వ్యవధిని పొడిగించవలసి వస్తున్నదని వివరించారు. అందువల్ల ప్రభుత్వాన్ని నిందించడము తగదన్నారు.

భూములు చిన్నచిన్న ఖండాలుగా విభాగింపబడటాన్ని నిరోధించుటకు వానిని సంఘటితము చేయుటకు గల హైద్రాబాద్ శాసనాన్ని ఆంధ్రకు వర్తింపచేయుటకై తేబడుతున్న సవరణ బిల్లుపై జాయింట్ సెలక్టు కమిటీ రిపోర్టును అందచేసే గడువును 1960 మార్చి 31 కి పెంచే మరో ప్రతిపాదనను సభ ఆమోదించినది. దీనినిగూడా రెవెన్యూ మంత్రే ప్రతిపాదించారు.

ఆవులను బర్రెలను వధించడాన్ని నిషేధించే బిల్లుపై సెలక్టు కమిటీ రిపోర్టును సమర్పించడానికి 1960 మార్చి 31 వరకు గడువు పొడిగించే మరో ప్రతిపాదననుకూడా సభ ఆమోదించినది. దీనిని కార్మిక స్థానిక స్వపరిపాలనా మంత్రి డి. సంజీవయ్య ప్రతిపాదించారు.

### శ్రీ జగన్నాథరాజుకు శ్రద్ధాంజలి

విశాఖపట్టణము జిల్లా భీమునిపట్నము నియోజకవర్గసభ్యుడు గొట్టుముక్కుల జగన్నాథరాజు మృతికి నేడు ప్రారంభమైన రాష్ట్ర శాసనసభ శీతకాల సమావేశములో సంతాపము ప్రకటించబడినది.

శ్రీరాజు సోషలిస్టుటికెటుపై శాసనసభకుఎన్నికయినా ఈమధ్యనే కాంగ్రెసులో చేరారు. పోయినసెలలో మరణించారు వీరు. శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని ఆమోదించినమీదట సభ వారిస్మృతి చిహ్నముగా కొద్దిసేపు వాయిదా పడినది. ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య జి. లక్ష్మన్న (స్వతంత్ర) శ్రీ రాజుకు శ్రద్ధాంజలి సమర్పించారు. స్పీకర్ కాళేశ్వరరావు గూడా తమ సానుభూతిని ప్రకటించారు. సభ్యులంతా ఒక నిముషం మౌనముగా నిలబడ్డారు.

## కరాచికి యు.ఎస్. అధ్యక్షుని రాక

### విమానాశ్రయంలో అయూబ్‌ఖాన్‌చే ఘనస్వాగతం

కరాచి, డిసెంబరు 7

పదకొండు ఆసియా-ఐరోపారాజ్యాల సుహృద్భావ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌లో రెండు రోజుల మకాంకై యునైటెడ్ స్టేట్సు అధ్యక్షులు ఐసెన్‌హోవర్ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

మౌరిపూర్ విమానాశ్రయంలో పగలు 3-30 నిముషాలకు వీరి విమానం దిగింది. పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్సు ఫయిటర్లు కరాచీనుండి అంకారా మార్గంగా 50 మైళ్ళు ఎదురు వెళ్ళి ఐక్ విమానాన్నితోడుకొని వచ్చాయి. ఐక్ విమానంనుండి పాక్‌భూభాగంపై కాలిడగానే 21 తుపాకులు కాల్చబడినవి. ఫీల్డుమార్షల్ యూనీఫారమ్‌లో పాక్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ ఆతని మంత్రిమండలి, పౌర్య ప్రతినిధులు యు.ఎస్. అధ్యక్షునికి స్వాగతం చెప్పారు. విమానాశ్రయంనుండి పాక్ అధ్యక్ష భవనంవరకు రోడ్డుకు ఇరువైపులా రెండులక్షల మంది హర్షధ్వానాలచేస్తూ ఐసెన్‌హోవర్‌కు ఆహ్వానించారు.

ఐక్ విమానం ఆగగానే కరాచీలోని అమెరికా రాయబారి విలియం రోన్‌ట్రీ లోపలికి వెళ్ళి తమ అధ్యక్షుని తోడుకొని వచ్చాడు. పాక్ అధ్యక్షునిపరిచయంచేశారు. అయూబ్‌ఖాన్ ఐక్‌తో కరచాలనంచేసి పాక్ గృహమంత్రి లెఫ్టినెంట్ జనరల్ కె. ఎమ్. షేక్‌ను పరిచయం చేశారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను అయూబ్‌ఖాన్ ప్రత్యేకంగా నిర్మింపబడిన వేదికపైకి తీసుకొని వెళ్ళి అక్కడ నౌకా వైమానిక పదాతిదళ అధిపతుల పరిచయం చేశారు. పాక్ సైన్యపు మూడువిభాగాల యూనిట్లు సమర్పించిన కవాతును తనఖీ చేశారు ఐసెన్‌హోవర్. ఆ తర్వాత అయూబ్‌ఖాన్ తన మంత్రిమండలి సభ్యుల పరిచయం చేశారు. చీఫ్ ఆఫ్ ప్రొటోకోల్ ఐక్‌కు కరాచీలోని పౌర్యవర్గాల ప్రతినిధుల పరిచయం చేశారు. ఆతర్వాత ఐసెన్‌హోవర్ అయూబ్‌ఖాన్ కలసి ప్రెసిడెన్షియల్ హౌస్‌కు వెళ్ళారు

విమానాశ్రయానికి పాక్ మంత్రులు అధికారులు విదేశ రాయబారులు మాత్రమేకాక కొందరు ప్రముఖ పౌరులుగూడా ఐక్‌ను ఆహ్వానించడానికి వచ్చారు. విమానాశ్రయానికి వచ్చిన జర్నలిస్టుల సంఖ్యే మూడు

4 వ పేజీచూడుడు)

## కమ్యూనిస్టు దేశాల నాయకులతో ఒప్పందం

### అంకారా విందులో ఐసెన్‌హోవర్ ఆశాభావం

అంకారా, డిసెం 7

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ గతరాత్రి ఒక విందు సందర్భంగా ప్రసంగిస్తూ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో సహితం ఒప్పందాలు కుదుర్చుకోడానికిగాను తాము శాంతికొరకై అన్వేషిస్తూ ఉండగలమని ఉద్ఘాటించారు.

టర్కీ అధ్యక్షుడు బేయర్ తన గౌరవార్థం యిచ్చిన విందు సందర్భముగా ఐసెన్‌హోవర్ ప్రసంగిస్తూ భగవంతునిపై విశ్వాసముంచి, మన సూత్రాలను నమ్ముకొని మనం కోరుతున్న ఆశయాన్ని సాధించడానికి శక్తికొలదీ కృషిచేయగలమని అన్నారు.

ఈ సమష్టి కృషి చివరకు విజయాన్ని సాధించగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఏ శక్తీ, ఏ బెదిరింపూ శాంతికాముకులైన ప్రజలకు నిరాశను కలిగించలేదన్నారు.

#### సంయుక్త ప్రకటన

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, టర్కీ అధ్యక్షుడు బేయర్ తమ చర్చల అనంతరం విడుదలచేసిన ఒక సంయుక్త ప్రకటనలో అంతర్జాతీయ ఉద్రిక్తతను సడలించాలంటే న్యాయం, సమానత్వంపై ఆధారపడి అవసర రక్షణతో కృషి జరగాలని పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, ప్రెసిడెంట్ బేయర్, ప్రధాని మెండర్స్ తదితర నాయకులతో జరిపిన చర్చల అనంతరం యీ సంయుక్త ప్రకటన జారీ చేయబడింది.

#### కరాచీకి ప్రయాణం

అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తన 11 దేశాల సుహృద్భావ పర్యటనలో నేడిక్కడ బయలుదేరి విమానంలో కరాచీ వెళ్ళారు.

#### పాకిస్తాన్ అధ్యక్షునితో ఐసెన్‌హోవర్ చర్చలు

కరాచీ, డిసెం 7: అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రేపు జరపనున్న చర్చలలో ఇండియా-పాకిస్తాన్ సంబంధాలకు ప్రాధాన్యం ఉంటుందని భావించబడుతున్నది. ఇండో-పాక్ సంబంధాలలో యీ చర్చలు గొప్ప మార్పును కలగజేస్తాయని ఆశించబడుతున్నది.

### కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోముగ్గురిచేరిక

హైద్రాబాద్, డిసెంబర్ 7

సోషలిస్టు డెమోక్రాటిక్ పార్టీకి చెందిన ముగ్గురు తమ స్థానాలపీఠి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ప్రవేశించినట్టు నేడు స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు ప్రకటించారు.

ఈ ముగ్గురు నేతి వేణవరెడ్డి, గోకా రామలింగం, టి. హయగ్రీవాచారి. వీరి చేరికతో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ బలం 214 నుండి 217 కు పెరిగింది.

### సూర్యాపేట తాలూకా

నల్లగొండ రెవెన్యూ సర్కిల్‌కు మార్పు

నల్లగొండ, డిసెం 7

భువనగిరి రెవెన్యూ డివిజన్‌నుండి నల్లగొండ రెవెన్యూ డివిజన్‌కు సూర్యాపేట తాలూకాను మార్పుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశించినది. భువనగిరి డిప్యూటీ కలక్టర్ అహ్మద్‌హుసేన్‌నుండి సూర్యాపేట తాలూకాబాధ్యతను నల్లగొండ డిప్యూటీ కలక్టర్ మహ్మద్‌మజ్హరుల్‌హక్ తీసుకొన్నాడు.

## నాగ తిరుబాటుదారులతో సంఘర్షణ

షిల్లాంగ్, డిసెం 7

నాగాగొండలు ట్యూన్‌సాంగ్ ప్రాంతంలోని ఒక గ్రామములో సైనికులకు నాగా తిరుగుబాటుదారులకు జరిగిన ఘర్షణలో ఇరుపక్షాలకు తీవ్రంగానే నష్టం సంభవించినదని తెలుస్తున్నది.

ఈ సంఘటన క్రితంనెల చివరిభాగములో జరిగినది. దిమాపూర్‌నుండి అందిన సమాచారం కనీసం నలుబది మందైనా యీ ఘర్షణలో అసువులు కోల్పోయిఉంటారని తెలుపుతున్నది. అయితే ఇంకా యీ వార్త అధికారికంగా ధృవపడలేదు. ఈ ప్రదేశానికి సైనికసిబ్బంది అదనంగా దింపబడినది

నేడే చూడండి

**జెమినీ సర్కస్**

(పాశ్చాత్య దేశాలలో సాటిలేని ప్రదర్శనం)

గోషామహల్ స్టేడియంపద్ద హైద్రాబాద్,

(ఫోన్ : 5723)

రోజూ రెండు ప్రదర్శనాలు : సాయంకాలం 6-30, 9-30.

శని, ఆదివారాలలో మధ్యాహ్నం 3-30 కు మ్యాటినీ.

స్త్రీలకు గ్యాలరీలో మాత్రమే ప్రత్యేక ఏర్పాట్లు.

## సంస్కృత నాటక ప్రదర్శనము

జీడికల్లు, డిసెం 7

జీడికంటి యాత్రా సందర్శనమున సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ సంస్కృత ఎడ్యుకేషన్‌కు సంబంధించిన శ్రీ సీతారామచంద్ర ప్రబంధపాఠశాల విద్యార్థులచేత నవంబరు 27 న "నాగానందం" అను సంస్కృత నాటకము "పల్లెటూరు పాఠశాల" అను తెలుగు నాటిక ప్రదర్శింపబడినది. శ్రీమాన్ టి. రామానుజాచారి దర్శకత్వం వహించారు. కర్ణాటక సంగీతము శ్రీ ముష్టంశ్రీ వరాహాచారినిర్వహించారు


### మీ పిల్లలను అదుపులో పెట్టండి

ఒక వేళ వారు పుస్తకమును 15 ఇంచుల దూరముగా పెట్టి చదువు అభ్యాసములవారైన లేక అధికముగా కంటి వ్యాయామవారైన లేక అధిక పరిమాణము గల వస్తువులను కంద్రు పెట్టి చూచువారైన లేక దీపమును యెదురుగా పెట్టి చదువు వ్యాయివారైన యీ పద్ధతుల వల్ల కండ్ల చూపులకు నష్టము కలుగును. ఇట్టిపిల్లలకు క్యాల్షియం లేక పాలు అధికంగా వాడండి. మరియు వెంటనే ఏ నేత్ర పరీక్షకునితోనైన పరీక్ష చేయించండి.

మేనేజర్ ఖరూం:

**డాక్టర్ లుఖ్మాన్**

( నేత్ర పరీక్షకులు )

**జనతా ఆప్టీషియన్**

నిజాంషాహీరోడ్.

ఫోన్ నెం. 5141 హైదరాబాద్

స్త్రీలకు పర్దా యేర్పాటు కలదు. కంటి జోడు కొనువారి నుంచి ఫీసు తీసికొనబడదు.



మాత్రేవారి ఉత్పన్నం

**plato 66**




హోల్ డిస్ట్రిబ్యూటర్స్ :
- ది బెస్ట్ పాంట్స్ పెన్ డిపో
పోస్టు బాక్సు 2421, బొంబాయి-2



అత్యుత్తమ ఔషధము

జెమినీస్

**పైగామ్**

హిందీ

**జమ్‌ఖుడ్** హైదరాబాదు.

**అజంతా** నిజామాబాదు.

అశోక్ - నిజామాబాద్

లిబర్టీ- నాందేడ్

విజయ- లాతూర్

(Bahar)



వికారి సం॥ మార్గశిర శు॥ నవమి రా 8-47 పూ. భా. ఉ 7-3 సా. వ. 5-20 మొ: 7-3 వరకు (శాలివాహన శకము: 17-9-1881) 1959 డిసెంబరు 8 మంగళవారము


### శాశ్వతబాల్యం

"నిత్యజీవితములో నేను నూతనత్వమును అనుభవించుచున్నాను. ముదిమి అనునది నాదరిజేరుటలేదు. నేను సనత్కుమారునివంటి వాడనని, శాశ్వతకాలము నేనుబాలుడనేనని భావించుచున్నాను. ఆదిలో నాకు కలుగుచుండిన ఆనందము కంటే యీనాడు తక్కువ ఆనందము కలుగుటలేదు. జీవితములో మనుష్యుడు నూతనత్వమును అనుభవించనిచో అతనికి తన జీవితం దుర్భరమై దానిమాధుర్యము బోధపడదు."

--- వినోబా


# గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1959 డిసెంబరు 8

మంగళవారము


## గృహ నిర్మాణము- ప్రభుత్వ పథకాలు

నగరాలలో సొంత యిండ్లు లేనివారికి గృహవసతి కల్పించుటకొరకు ప్రభుత్వము కొన్ని పథకాలను అమలు జేయుచున్నది. కార్పొరేషన్ లద్వారా గృహ నిర్మాణము గావించి, వానిని అద్దె - అమ్మకము స్రాతిపదికమీద వ్యక్తులకు యిచ్చుట జరుగుచున్నది. స్వయముగా ప్రభుత్వము నగరాభివృద్ధిబోర్డు ద్వారా గృహ నిర్మాణము గావించి, అవసరమైన వారికి వానిని లభింప జేయుచున్నది. గృహనిర్మాణ సహకార సంఘాలకు ఋణ రూపకముగా సహాయము జేయుచున్నది. ఇందువలన ప్రజలకు లాభము కలుగుచున్నది. తృతీయ పంచవర్ష ప్రణాళికలో గూడ యితోధికమైన గృహనిర్మాణ సౌకర్యాలను పట్టణాలలోను, గ్రామప్రాంతాలలోను ప్రభుత్వము లభింపజేయగలదని వార్తలు తెలుపుచున్నవి. ఈనాడు యీకార్యము మిక్కిలి అవశ్యకమైనది. ఈ అవశ్యకతను గుర్తించి, కృషి గావించుచున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అభినందించవలసియున్నది.

ఈ గృహనిర్మాణ పథకాలలో వ్యక్తులకు ఋణాలను యిచ్చు పథకాలుగూడ చేరియున్నవి. ప్రభుత్వోద్యోగులకేకాక యితర వృత్తులలో నున్నవారికి గూడ ఋణాలు యీయబడుచున్నవి. మాకు చేరిన కొన్ని వార్తల ప్రకారము యీ ఋణాలకొరకు కేటాయించిన మొత్తాలు శీఘ్రముగా సకాలములో వినియోగపరచుకొనుట జరుగుటలేదని తెలియుచున్నది. కేటాయించిన డబ్బుకు అనుగుణమైన దరఖాస్తులు వచ్చుటలేదని మేము వినినాము. ఇందుకు కారణాలనుగూర్చి కొంత ఆలోచించవలసిన అవశ్యకత కలదు.

ఈఋణాలను యిచ్చునప్పుడు కొన్ని షరతులు విధింపబడుచున్నవి. ఈ షరతులను అమలు చేయుటలో ఆచరణ రీత్యా యిబ్బందులు గోచరించుచున్నవి. ఈ యిబ్బందులలో రెడ్‌టేప్ ప్రధానమైనది. ఫారాలనుపూర్తి చేయుట, సర్టిఫికెట్లను దాఖలు చేయుట, తగినంత పైరవీచేయవలసివచ్చుట మొదలైనవి యీ రెడ్‌టేప్‌లో ముఖ్యభాగాలు. దీనికి బెదరిపోయి చాలమంది యీ ఋణాలకొరకు దరఖాస్తులు యిచ్చుట లేదని గూడ మేము వినినాము. కావున యీ రెడ్‌టేప్ యిబ్బందులను కొంత తగ్గించుటనుగూర్చి ప్రభుత్వము ఆలోచించవలసి యుండును. సాధారణముగా యీ గృహ నిర్మాణ ఋణాలను అభ్యర్థించువారు పరిమితమైన ఆదాయాలు గలవారై స్వయముగా యిల్లు కట్టుకొను శక్తి లేనివారై యున్నారు. ఈ సత్యమును ప్రభుత్వము గమనించ వలసియుండును. ప్రభుత్వము విధించిన షరతుల ప్రకారము యీ ఋణాలు రెండు కిస్తులలో యీయబడుచున్నవని తెలియుచున్నది. మొదటి కిస్తు గృహ నిర్మాణముచేయు స్థలము చూపించిన తరువాత యీయబడును. ఇందులోగూడ స్థలమును కొనుటకు కావలసిన డబ్బు పూర్తిగా యీయబడక అందులో సూటికి యెనుబది వంతులు మాత్రమే యీయబడును. తరువాత పునాదులు లేచిన తరువాత రెండవ కిస్తు యీయబడునని తెలియుచున్నది.

ఇందువలన యీ ఋణాలను కోరువారు స్వయముగా స్థలము ఖరీదులో సూటికి యిరువదివంతులు మరియు పునాదులు లేచుటకు అవసరమైన డబ్బును తమ చేతినుండి ఖర్చుచేయవలెనన్నమాట. ఇందువలన చాల మందికి యిబ్బంది కలుగుచున్నది. ఈ డబ్బును ఖర్చు చేయనందువలననే ప్రభుత్వ ఋణమును అభ్యర్థించుట జరుగుచున్నది. మొత్త ముమీద [illegible]

[illegible]

మాస్కో, డిసెం 7

ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ యంత్ర పరికరం అమర్చబడి మామూలు టైప్‌రైటర్ అచ్చువేయబడాల్సిన పుస్తకాన్ని అతివేగంగా టైపు చేయగలదు.

సాధారణంగా కంపోజు చేయబడిన పుటలు అచ్చువేయ బడడానికి ముందు తప్పులు సరిచూడబడవలసి ఉంటుంది. కాని ఎలక్ట్రానిక్ యంత్ర పరికరం యేర్పాటు చేయబడిన టైప్‌రైటర్ చేత టైపు చేయబడిన పుటలు సరిచూడనవసరం ఉండదు.

ఈ యంత్ర పరికరాన్ని తయారుచేసిన లెనిన్ ముద్రాపక పరిశోధన సంస్థ డైరెక్టర్ మిఖైల్ దనిలేవ్స్కీ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఆ యంత్రపరికరం మూలంగా కంపోజింగ్ పని తేలికవుతుందనీ, పుస్తకాలు తక్కువ కాలంలో, తక్కువ వ్యయముతో ఉత్పత్తి చేయబడుతాయనీ అన్నారు.

### అధిక ధరలకు మంచిర్యాల కార్మికుల నిరసన ప్రదర్శనాలు

మంచిర్యాల, డిసెం 7

ఇటీవలన మంచిర్యాల మార్కెట్టులో ధరలు విపరీతముగా పెరిగినవి. బియ్యము సేరుకు 0-11 పెరిగినది. చింతపండు, నూనె ధరలు కూడా చాలా అధికము అయినవి.

మంచిర్యాల సిమెంట్ వర్కు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు పెరిగి పోతున్న ధరలకు నిరసనగా యీనెల 3 వ తేదీనాడు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. కరువుభత్యము పెంచాలనీ సిమెంట్ బోర్డు సిఫార్సులు వెంటనే అమలులోనికి తేవాలనీ హౌకడిపోలు స్థానికులనీ నినాదాలుచేస్తూ వీరు ఎస్.సి. క్లబ్ మైదానములో శ్రీ టి. శేషాద్రి అధ్యక్షతన సభ జరిపారు.

## అయిదవ చేతిపనుల వారం

విజయవాడలో కలెక్టరు ప్రారంభోత్సవం

విజయవాడ, డిసెం 7

మన గ్రామాలలోని నిరుద్యోగాన్ని పారద్రోలి గ్రామీణుల జీవన అభివృద్ధి పెంపొందించేందుకు మన పూర్వహస్తకళాకారులైన పుణ్యాన్ని మనంప్రోత్సహించుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ వి. సి. గంగోపాధ్యాయ పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాల ఆవరణలో జరుగుతున్న అయిదవ అఖిలభారత చేతి పరిశ్రమల సప్తాహాన్ని ప్రారంభిస్తూ అన్నారు. శ్రీ గోకరాజు సుబ్బరాజు అధ్యక్షత వహించారు. ఆయన తన ఉపన్యాసంలో స్థోమతగలవారు తమ ఇండ్లలో చేతి పరిశ్రమల ద్వారా తయారైన వస్తువులను అలంకరించుకొని ఆ విధంగా ఈ పరిశ్రమకు తోడ్పడాలని అన్నారు. అహ్లాదకరమైన ఈ వస్తువులను కొనడానికి విదేశీయులు పోటీపడుతుంటారనుఎరుగుదుననిఅన్నారు

శ్రీ గంగోపాధ్యాయ ప్రారంభించిన ప్రదర్శనలో నర్సాపురానికి చెందిన లేసుపరిశ్రమ, కొండపల్లికి చెందిన బొమ్మల పరిశ్రమ, వాణిజ్యశాఖవారి చర్మవస్తు పరిశ్రమ, ఇంకా పేము వస్త్రాలు కుటుంబ నియంత్రణ శ్రీ జనాభ్యుదయశాఖ, వ్యవసాయ శాఖలకు చెందిన "స్టాల్సు" ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అంతకుముందు సదస్యులకు స్వాగతం చెప్పుతూ పారిశ్రామికశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ లక్కరాజు నరసింహారావు స్వాగతం చెప్పుతూ మన భారత దేశం హస్తకళలకూ ఆతిథ్యానికి పేరు చెందినదనీ వాటిని గురించి ప్రజలలో ప్రచారం ఉత్సాహం కలిగించడానికి గత అయిదేండ్లుగా చేతి పరిశ్రమల బోర్డు జరుపుతున్న ఈ సప్తాహం మన చేతి పరిశ్రమల అభివృద్ధికి వింతగానో తోడ్పడుతున్నదన్నారు. మన రాష్ట్రంలో కలంకారీ పరిశ్రమ, బొమ్మల పరిశ్రమ దంతపు వస్తువుల పరిశ్రమ వింతగానో కీర్తిప్రతిష్టలుకలిగి ఖండాతరాలలో మార్కెట్టునుకలిగి వున్నవన్నారు. ఈ చేతి పనులలో వేదాంతం సిద్ధాంతం చరిత్ర ఇమిడి వున్నవన్నారు. తర్వాత డా॥ తెన్నేటి వెంకటశేషాచలపతిరావు ప్రసంగించారు.

నిత్యం వినోద విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటయినాయి.

### రాజమండ్రిలోని నవభారతి గురుకులం

విద్యార్థి హాస్టలు నిర్మాణానికి 50 వేలు మంజూరు

న్యూఢిల్లీ, డిసెం 7

[illegible]

## ఆంధ్రప్రదేశ్‌లో 110 మంది చైనావారు

న్యూఢిల్లీ, డిసెం 7

1959 అక్టోబరు 31 నాటికి భారత దేశంలో తమ పేర్లను నమోదు చేసుకున్న చైనీయుల సంఖ్య 11,942.

వారి తాలూకు రాష్ట్రాల వారీ వివరాలిచ్చారు:- అస్సాం- 471, పశ్చిమ బెంగాలు-8,127, బీహారు 100, అండమానులు- 10, బొంబాయి- 2,404, మణిపూరు- 9, మధ్యప్రదేశ్- 93, ఢిల్లీ-882, మద్రాసు-90, ఒరిస్సా-6, పంజాబు-6, ఉత్తర ప్రదేశ్- 137, ఆంధ్రప్రదేశ్- 110, మైసూరు- 28, రాజస్థాన్-2, కేరళ-6, జమ్ము-కాశ్మీరు-1.

లోకసభలో శ్రీ హేమ్ బారువా, శ్రీమతి మఫీదా అహ్మద్, డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశీయాంగ మంత్రి శ్రీ గోవింద వల్లభ్ పంత్ ఈ సమాచారం తెలియజేశారు.

## అధ్యయన పరిశోధనల కేంద్ర సంస్థ

విద్వాంసులకు విదేశాల్లో శిక్షణకు తలంపు

న్యూఢిల్లీ, డిసెం 7

భారతీయ శాస్త్రాలకు సంబంధించిన వివిధ రంగాలలో పరిశోధనను సమన్వయపరచి ప్రోత్సహించడానికై ఒక కేంద్ర భారతీయ శాస్త్ర సంస్థను నేలకొల్పే నిమిత్తం తృతీయ ప్రణాళికలో ఏర్పాట్లు జరగగలవు. కొంత మంది విద్వాంసులకు విదేశాలలో శిక్షణ ఇప్పించి ఈ సంస్థలో నియమించాలనే ప్రతిపాదనను కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి పరిశీలిస్తున్నారు.

ఈ పథకాల వివరాలను భారతీయ శాస్త్ర సంఘం 8 వ సమావేశంలో చర్చించారు. సంఘం అధ్యక్షులు శ్రీ కె.ఎ. నీలకంఠశాస్త్రి సమావేశానికి అధ్యక్షత వహించారు.

అరుదైన వ్రాతప్రతుల ప్రచురణ నిమిత్తం తయారు చేసిన పథకం ఎంత వరకు అమలు జరిగింది సంఘం పరిశీలించింది. వ్రాతప్రతుల తాలూకు కాపీలు కావలసిన వారు ఏ రేటున డబ్బు చెల్లించవలసింది కూడా నిర్ణయించారు. బ్రిటన్, జర్మనీ, రష్యాలకు ఒక్కొక్క పండితుణ్ణి రెండేళ్ళ పాటు పంపించి, ఆ దేశాలలో లభ్యం అయే మధ్య[illegible] వ్రాత సంస్కృత వ్రాతప్రతులను వారిచేత పరిశీలించి సంస్కరింప చేయడానికి సభ్యులు సూత్రప్రాయంగా అంగీకరించారు. వ్రాతప్రతులు కేటలాగులను తయారుచేసి ప్రచురించడంలో ఆయా సంస్థలు అవలంబించవలసిన పద్ధతినికూడా సంఘం నిర్ధారించింది. అటువంటి పథకాలకు ప్రభుత్వం ఏ విధంగా సహాయం చేయాలో సూచించింది. అరుదైన వ్రాతప్రతులను, వ్రాతప్రతుల కేటలాగులను ముద్రించడానికి దేశంలోని అనేక సంస్థలకు లైబ్రరీలకు గ్రాంట్లు మంజూరు చేయాలని సంఘం సిఫార్సు చేసింది. సమావేశ ప్రారంభంలో సభ్యులు ఒక నిముషంసేపు మౌనంగా నిలబడి డాక్టర్ సాల్దేశాయ్, డాక్టరు ఆల్టేకర్‌ల మృతిపట్ల సంతాపం వెల్లడిస్తూ తీర్మానం చేశారు.

## కృశ్చేవ్ నిరాయుధీకరణ పథకం

ప్రయోజనాలు సాధించగలదని భారత ప్రభుత్వ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెం 7

సుహృద్భావంవల్ల అన్ని పక్షాల చిత్తశుద్ధివల్ల కృశ్చేవ్ నిరాయుధీకరణ పథకంలోని ప్రధాన ప్రయోజనాలన్నీ సాధించబడగలవనే భారత ప్రభుత్వం ఆశిస్తున్నదని విదేశాంగ వ్యవహారాల పార్లమెంటరీ కార్యదర్శి సాదతలీఖాన్ యీవేళ లోకసభలో చెప్పారు.

సాధారణ సంపూర్ణ నిరాయుధీకరణ పథకాన్ని కృశ్చేవ్ ప్రతిపాదించినట్లు తమకు నచ్చినదని కూడా శ్రీ సాదతలీఖాన్ అన్నారు.

## స్థానికసంస్థలకు పార్టీలు పోటీ చేయరాదు

శ్రీ కృపలానీ అభిప్రాయం

అలహాబాదు, డిసెం 7

స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో రాజకీయ పక్షాలు ఏవీ కూడా పార్టీ ప్రాతిపదికన పోటీ చేయకుండా మంచి నిజాయితీపరులైన అభ్యర్థుల్ని బలపరిచే విధానం అవలంబించాలని పి. ఎస్. పి. నాయకుడు ఆచార్య కృపలానీ నిన్న కొత్త పి. ఎస్. పి. కౌన్సిలర్ల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

స్థానిక సంస్థల్లో కూడా రాజకీయ వివాదాలు పనిచేయడం ప్రారంభిస్తే ప్రజలకుగాని నగరానికిగాని ఎటువంటి ప్రయోజనం చేకూరదని శ్రీ కృపలానీ పేర్కొంటూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలిచి పి. ఎస్. పి. ఇందుకు మార్గదర్శకం [illegible]

## 36 కంపెనీలకు లైసెన్సులు ఇవ్వగూడదని నిషేధం

ప్రత్యేక పోలీసు సంస్థ త్రైమాసిక నివేదిక

న్యూఢిల్లీ, డిసెంబరు 7

అవినీతికరమైన విధానాలను అవలంబించినందువల్ల 36 కంపెనీలు,వ్యక్తులకు దిగుమతి, ఎగుమతి లైసెన్సులను ఇవ్వరాదని నిషేధించినట్లు, కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ ప్రత్యేక పోలీసుసంస్థ ప్రకటించిన 1959 జులై-సెప్టెంబరు నివేదికలోవెల్లడించబడింది.

25 ఇతర కంపెనీలను వ్యక్తులను కూడా బ్లాక్‌లిస్టులో చేర్చవలసిందిగా సిఫార్సుచేయబడింది.

ఇదే కాలములో అవినీతికరమైన విధానాలను అవలంబించినందుకు డిపార్టుమెంటులద్వారా శిక్షింపబడిన పౌరి సంఖ్య 139, వీరిలో ప్రభుత్వోద్యోగుల సంఖ్య 122.

ఒకరికి ఆరేళ్లు కారావాస శిక్ష విధించబడింది. ఇంత పెద్ద శిక్ష మరెవ్వరికీ విధించడం జరగలేదు. మొత్తం రూ. 2.16,400 జరిమానాలు విధించబడ్డాయి. 27 మంది ప్రభుత్వోద్యోగులు, 17 మంది ప్రైవేటు వ్యక్తుల మీద పెట్టిన 48 కేసులలో కోర్టువారు శిక్షలు విధించారు.

దగా ఫోర్జరీ నేరాలకుగాను ఒక సుప్రసిద్ధ వ్యాపారస్థునికి ఒక సందర్భాన్ని పురస్కరించుకొని 4 ఏళ్ళ కఠినశిక్ష, 2 లక్షల రూ. ల జరిమానా మూడు ఇతర సందర్భాలను పురస్కరించుకొని తలా 6 ఏళ్ళ కఠినశిక్షవిధించడం జరిగింది.మరో కేసులోముగ్గురు బొంబాయి వ్యాపారస్థులకు 3 నెలల నుంచి 18 నెలలవరకు కారావాస శిక్షలు, మొత్తం 2,000 రూ.ల జరిమానాలు విధించడం జరిగింది.

శిక్ష విధించబడిన ప్రభుత్వోద్యోగులలో ఒక ఇంజనీరు ఆఫీసరు అన్నారు. ఆయనకు ఒక గుమాస్తాకు దగా, ఫోర్జరీ లంచగొండితనం నేరాలకు పాల్పడినందుకుగాని 18 నెలల కారావాస శిక్ష విధించారు. దగ్ధవ్యాపహరణకు ఒక జిల్లా స్మాల్ సేవింగ్సు ఆర్గనైజర్‌కు 4 ఏళ్ళ శిక్ష వేశారు.

7 గురు గెజెటెడ్ ఆఫీసర్లతో సహా 95 మంది ప్రభుత్వోద్యోగులకుడిపార్టుమెంటులద్వారా శిక్ష వేశారు.వారిలో ముగ్గురు గెజెటెడ్ ఆఫీసర్లకు జీతం తగ్గించారు. ఇద్దరికి ఇంక్రిమెంట్లునిలుపుదల చేశారు.మరో ఇద్దరికి ఇతరవిధాల శిక్షలు వేశారు. నాన్ గెజెటెడ్ఉద్యోగులలో 32 మందిని బర్తరపు చేయడం జరిగింది. లేదా కొలువులోంచి తొలగించడం జరిగింది. ఒకరి సర్వీసును పెర్మినేటు చేశారు. మరో ఉద్యోగిని నిర్బంధంగా రిటైరుచేయించారు. 9 మంది హోదానుగాని జీతాన్నిగాని తగ్గించడం జరిగింది. 18 మందికి ఇంక్రిమెంట్లు నిలుపుదలచేశారు. 28 గుర్రికి ఇతర విధాల శిక్షలు వేశారు.

### శ్రీరామాంజనేయయుద్ధం నాటక ప్రదర్శనం

హైదరాబాద్, డిసెంబరు 7

చిక్కడపల్లిలోని శ్రీదుర్గానాట్యకళామండలివారు శనివారం 5 వ తేదీ రాత్రి వై.ఎం.సి.ఏ. హాలులో "శ్రీరామాంజనేయయుద్ధం" నాటకాన్నిప్రదర్శించారు.

అమెచూర్లుగాఉండి పద్యాలనాటకాల్ని ప్రాక్టీసు చేయడం నిజంగా కష్టమైన విషయం. సాంఘిక నాటకాల్లో ఎలా ప్రతిపాత్ర ప్రధానమనిపిస్తుందో పద్యాల నాటకాల్లో అలా అనిపించకపోయినా ప్రతిపాత్రమపరుకొనేప్పుడు శ్రద్ధచూపించడంఅవసరం. ముఖ్యంగా అమెచ్యూర్లకు పద్యాల నాటకాలు వేసేటంత శక్తిసామర్థ్యాలు, ఆహార విహార సంయమనాలు ఉండడంలేదు.

మొన్నటినాటకంలో ఆంజనేయుడి పాత్ర ధారి శ్రీ నిమ్మగడ్డ నాగేశ్వరరావు రక్తికంటించడానికియావచ్చుక్తి వినియోగించారు. అయినా ఇంకా కృషి, శక్తి అవసరమనిపించాయి. శ్రీరాముడు పాత్రధారి శ్రీ వి.వి ఆర్. శర్మపాడగలగడంతోపాటుగొంతును శ్రావ్యంగా ఉంచుకోడానికి కూడా ప్రయత్నాలు చేయాలి. నారదపాత్ర ధారి శ్రీ ఎ.ఎన్.ఎస్. మూర్తి పాటకిచ్చిన ప్రాధాన్యాన్ని వచనభాగానికివ్వజాలక పోయారు. యయాతిగా వేసిన శ్రీ పి. కాళిదాసుఉన్నవారందరిలోనూ పద్యాన్ని శాపయుక్తంగా చదివి ఫర్వాలేదనిపించారు. అంగదుడుగా శ్రీసి.కామేశ్వరరావు కూడా రక్తికంట్టించగలిగారు. మిగిలిన పాత్రలన్నీ చాలా రాటు తేలవలసిన అవసరం కనిపించింది. (మా.వి.)

### నల్లగొండ రిక్షావారి సమ్మె విరమణ

నల్లగొండ, డిసెం 7

రిక్షా అద్దె ఛార్జీలను తగ్గించాలని కోరుతూ నవంబర్ 29 నుండి సమ్మె చేస్తున్న 100 మంది రిక్షావారు యజమానులతో సామరస్య పూర్వకమైన పరిష్కారము కుదరడముతో గురువారము సమ్మె విరమించారు.

# చైనాతో కలిసి నేపాల్ కమ్యూనిస్టుల కుట్ర

## ప్రజలదృష్టి మళ్లించడానికి భారత వ్యతిరేక ప్రచారానికి చైనా సహాయం?

న్యూఢిల్లీ, డిసెం 7

కొయిరాలా వీరాం విజ్ఞప్తుల్ల అవిశ్వాసాన్ని పేర్కొంటూ దేశముతో చైనా కమ్యూనిస్టులు ఢిల్లీ, నేపాల్ కమ్యూనిస్టులు ఒక కుట్ర పన్నినట్లు ప్రభుత్వానుకూల నేపాల్ దినపత్రిక "కల్పన" నేడు ప్రకటించింది. ఖాట్‌మండులో కమ్యూనిస్టుసారథ్యంప్రచారానికి చైనా సహాయం ఎంతో అభిస్తున్నదట.

చైనా చర్యపట్ల ప్రజల తీవ్రదృష్టిని మళ్ళించేప్రయత్నంలోనమ్యూనిస్టులు యిటీవలగా భారత ప్రధాని కావించిన ప్రకటన ఆధారంగా చేసుకొని భారత వ్యతిరేక ప్రచారానికి పూనుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఈ ప్రచారకులకు రహస్యంగా ధన సహాయము లభిస్తున్నది.

తగినంతగా రక్షణఏర్పాట్లు చేసికొనవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఉత్తర నేపాల్‌నుండి చాలామందిప్రతినిధి వర్గాలుగా ఏర్పడి ఖాట్మండువస్తున్నారని కూడా కల్పన పత్రిక వ్రాసినది.

## ముంద్రాసంస్థ లన్నింటి స్వాధీనకరణ

లోకసభలో సూచనకు మంత్రి నిరాకరణ

న్యూఢిల్లీ, డిసెం 7

ప్రభుత్వం ముంద్రాసంస్థలన్నిటినీ స్వాధీనం చేసుకోవాలన్న సూచనను ఈవేళ లోకసభలో వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో తోసిపుచ్చారు. ముఖ్యమయిన సంస్థలన్నీ కోర్టువారి ఆదేశాల వలన గాని ప్రభుత్వ చర్యద్వారాగాని ఈవరకేస్వాధీనపరచుకోబడినట్లు ఆయన చెప్పారు.

జీవితభీమా కార్పొరేషన్‌కు ఇవ్వాల్సిన బాకీధనం ఏమయినా ముంద్రా సంస్థలనుండి రాబట్టబడించా అన్న ప్రశ్నకు భీమా కార్పొరేషన్ నిధులన్నీ చాలవరకు షేర్ల రూపములోనే ఉన్నాయనీ ఇక ప్రధానసంస్థలన్నింటి నిర్వహణలో అభివృద్ధి గోచరించిందనీ శ్రీ కనుంగో తెలిపారు.

### శ్రీ ఎం.వి. సానే

వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సూతనాధ్యక్షుడు

న్యూఢిల్లీ, డిసెం 7

భారతీయ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడుగా 1960-61 సంవత్సరానికి కేసరి పత్రిక అసిస్టెంటు ఎడిటర్ శ్రీ ఎం.వి. సానే ఎన్నికయినారు. ఆయన నామినేషన్ ఒక్కటే చేరింది. పాట్నాలో ఫిబ్రవరిలో జరిగే ఫెడరేషన్ 9వ వార్షికసమావేశంలో శ్రీ సానే శ్రీ జె.పి. చతుర్వేది నుండి ఛార్జి తీసుకుంటారు.

### శ్రీ గోపాలన్ వ్యతిరేక ప్రదర్శనలు

సూరత్ బహిరంగ సభలో

సూరత్, డిసెం 7

కేరళలో జరుగనున్న అవాంతర ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ, దాని హితులు తగు మెజార్టీతో గెలుపొందగలరన్న ఆశాభావాన్ని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ వెల్లడించారు.

గతరాత్రి ఇక్కడొక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ గోపాలన్ 28 నెలల పరిపాలనలో కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు కల్పించిన మేళ్ళ దృష్ట్యా ప్రజలు కమ్యూనిస్టుల్నే గెలిపిస్తారని భావించారు.

సమావేశ స్థలం దాదాపు 50 మంది చేరి "గోపాలన్ వెనక్కు తిరిగి పో", "దేశద్రోహులు నశించాలి" అని నినాదాలు చేశారు. వారు శ్రీగోపాలన్ ప్రసంగం ప్రారంభించిన తరువాత కొంతసేపటివరకూ కూడా నినాదాలు చేశారు. కొన్ని రాళ్ళు కూడా రువ్వబడ్డాయి.

### వియత్‌నామ్ నర్తక, గాయక బృందం రాక

న్యూఢిల్లీ, డిసెంబరు 7

వియత్‌నామ్ ప్రజా స్వామిక రిపబ్లిక్ నుంచి నర్తక, గాయకబృందం తాష్కెంట్‌నుంచి ప్రత్యేక విమానములో 4 వ తేదీన న్యూఢిల్లీ చేరుకుంది. ఇందులో 45 గురు సభ్యులున్నారు.

వీరి ప్రదర్శనలకు వసూలుఅయే మొత్తాన్ని ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికి జమకడతారు. భారత ప్రభుత్వ ఆహ్వానంపై వీరు దేశంలో దాదాపు రెండువారాలపాటు పర్యటన జరుపుతారు.

## జగ్గయ్యపేట పంచాయతీ

కొత్త సంవత్సరానికి రు. 5895 మిగులు బడ్జెటు

జగ్గయ్యపేట, డిసెం 7

శ్రీ సామి వేని విశ్వనాథం అధ్యక్షతన 3వ తేదీన జరిగిన జగ్గయ్యపేట పంచాయతీ సమావేశమందు 1959-60 రివైజ్డ బడ్జెటు 1960-61 బడ్జెటు అంచనాలు ప్రవేశపెట్టబడి పరిశీలించబడినవి. అధ్యక్షునితో సహా పదిహేను మంది సభ్యులకు పగ ముగ్గురు సభ్యులు హాజరైరి.

1959- 60 ప్రారంభ నిల్వ రూ. 1,39,008/- ఆదాయం రూ. 1,88,537/- వ్యయం రూ. 2,20,305 మిగులు రూ. 57,240/- కాగా 1960-61 ప్రారంభనిల్వ రూ. 57,240/- ఆదాయం 1,22,055 వ్యయం రూ. 1,69,400 మిగులు రూ. 5,895 వుండగలదని అంచనా వేయబడినది.

ఇంక్లపన్సు రివిజన్ కారణముగా అదనపు ఆదాయం రూ. 9,500న్నూ ప్రభుత్వ ఋణము రూ. 30,000న్నూ రివైజ్డ బడ్జెటు ఆదాయ పద్దులో చేరియున్నది. 1959- 60 సంవత్సరమున మంచినీటి పంపుల యేర్పాటుకు రూ. 61000 కార్యాలయ భవననిర్మాణమునకు రూ. 30,000 నిర్మాణ మంరున్న తారురోడ్లకు, పాతరోడ్ల మరమ్మత్తులకు మొత్తం రూ.42,500మరుగు దొడ్ల నిర్మాణమునకు రూ. 8,100 సిమెంటు డ్రయిన్సు నిర్మాణమునకు రూ. 9000 బాలబాలికల పార్కు నిర్మాణమునకుగాను ఆయినరూ.5 200 ఖర్చుపద్దుక్రింద చూపబడినది.

1960- 61 బడ్జెటు అంచనాలో మరికొన్ని బజార్లకు పంపుల ద్వారా మంచినీటి సరఫరా సదుపాయము కలుగజేయుటకు రూ. 30,000 పంచాయతీ పార్కును అభివృద్ధి పరచుటకు రూ. 3,600 మరికొన్ని సిమెంటు డ్రయిన్సు నిర్మాణమునకుయా.10,250 ఒక ట్రాక్టరు కొనుటకు రూ. 16000 క్రొత్తగా కొన్ని తారురోడ్లు వేయుటకు పాతరోడ్లు మరమ్మత్తు చేయుటకు పోషణ వగైరాలకు రూ. 38,000 ఖర్చుపద్దులో చేరియున్నది. మొత్తము మీద రివైజ్డ బడ్జెటు మరియు బడ్జెటు అంచనాల ప్రతిపాదనలు గ్రామాభ్యుదయ కారిగా నున్నవని సభ్యులు హర్షామోదములను ప్రకటించారు.

అనంతరము పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ నోముల చిన సుబ్బయ్య అల్పాహారవిందు చేసినారు. అంతకు ముందు ఒక సాధారణ సమావేశమందు హరిజనవాడకు తొమ్మిది విద్యుద్దీపములను మంజూరుచేసినారు.

## స్వయం నిర్ణయాధికారంగల సంస్థలలోని సిబ్బంది

హరిజనుల సంఖ్య నూటికి పన్నెండున్నర వంతులకోటా కంటె యెక్కువ

న్యూఢిల్లీ, డిసెం 7

చట్టరీత్యా ఏర్పడిన సంస్థలలోమా, ప్రభుత్వ సహాయంగల సంస్థలలోనూ పన

## పోయిన యౌవనము

మరలను ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ మీ జీవితాన్ని ఆనందమును, సౌభాగ్యతను సంపాదించుటకు ఈ నుటకు డే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారి 8 తో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చారు, ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ మహావరదానకాశముపల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా సమ్యక్కరంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుర్దిస్ మెడికల్ హాల్, నాంపల్లిచమన్, సర్కిల్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

## వాణిజ్యవ్యాపారాలు

సెంసర్స్ కల్లుగాన్యవ్యాపారాలు

మర్చంట్ అండ్ కమీషన్ ఏజెంట్

ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసెం 7

(నల్లా ఒక్కంటికి 120 శేర్లు

| | | |
|---|---|---|
| దొడ్డు బియ్యం | 54-0-0 | 55-0-0 |
| నెంబర్లు కొ॥ | 55-0-0 | 57-0-0 |
| సాంబర్లు పా॥ | 74-0-0 | 77-0-0 |
| కొత్తసాంబర్లు | 59-0-0 | 62-0-0 |
| నూకలు | 34-0-0 | 44-0-0 |
| వరంగల్ సాం. పా॥ | 80-0-0 | 84-0-0 |
| కందులు పెద్దవి కొ॥ | 51-0-0 | 52-8-0 |
| కందులు చిన్నవి కొ॥ | 39-0-0 | 43-8-0 |
| మినుములు | 48-0-0 | 51-0-0 |
| సెనగలు | 38-0-0 | 42-0-0 |
| బెల్లం | 65-0-0 | 65-0-0 |
| పెసళ్ళు కొ॥ | 48-0-0 | 52-0-0 |
| తెల్లజొన్నలు | 51-0-0 | 53-0-0 |
| పచ్చజొన్నలు | 37-0-0 | 40-0-0 |
| మిరపకాయలు | 280-0-0 | 300-0-0 |

ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారులతో

## టెన్నిస్ ఎగిబిషన్

బాల్రిమాస్కి, ఎం ఫ్రాన్సిస్ - అమెరికా
ఆర్. కృష్ణన్, పేంపాడ్ బాబ్ - ఇండియా

1959 డిసెంబరు 14 న మధ్యాహ్నం 2-30 నుండి

**మెహదీజంగ్ స్టేడియం-** ముషీరాబాద్‌లో

రేట్లు: రు. 20/-, 10/-, 5/-, 2/-

(పిల్లలు సగము)

టికెట్లు దొరుకు స్థలాలు:
లొంబాయి బార్, పరియంట్ హోటల్, జాన్ అండ్ కంపెనీ, సెంట్రల్ స్టూడియో, తాజ్‌మహల్ హోటల్ (అబిడ్‌రోడ్), న్యూ తాజ్‌మహల్ హోటల్ (సుల్తాన్‌బజార్), సికింద్రాబాద్ క్లబ్, రిచర్డ్ అండ్ కంపెని, ఎ. ఎల్. డిసాజా అండ్ సన్స్, నాదిర్షా అండ్ కంపెనీ, రీగల్ స్పోర్ట్స్.

## రు. 1500/- ఉచితము

అమృత్‌సర్‌లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారు చేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్టలేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు. 13/-, 15 తులములకు రు. 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కాదని రుజువుపరచే యెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి.

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

17 వ సంయుక్త వారము

శ్రీ వేంకటరమణా ఫిల్మ్స్ వారి

## బాలనాగమ్మ

తా॥ అంజలి, రాజసులోచన, ఎన్. టి. రామారావు, సూర్యకళ, రేలంగి, ఎస్. వి. రంగారావు.

## రీగల్ - హైద్రాబాద్

శ్రీ కృష్ణా టాకీస్ - సూర్యాపేట. రమేష్ - నిజామాబాద్.
భారత్ టాకీస్ - కరీంనగర్. ప్రేమ్ టాకీస్ - నల్గొండ.

6 వ వారము

నగీనా ఫిల్మ్సువారి **సట్టా బజార్**

తా॥ మీనాకుమారి, జాల్ రాజ్‌సోని, జానీవాకర్,
దర్శకత్వం: రవీంద్రదేవ్. సంగీతము: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

**లిబర్టీ- హైద్రాబాద్.**

ఆటలు: 6-30 మరియు 9-30.

మరియు సాయంత్రం- సికింద్రాబాద్.

(Nima) శ్రీ జానకీ పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి!

విశవ్ ప్రొడక్షన్స్ వారి

## పెళ్లిమీదపెళ్లి

నిర్మాత దర్శకుడు బి. విఠలాచార్య

సంగీతం రాజన్ నాగేంద్ర. రచన: జి. కృష్ణమూర్తి

సాగర్ రాజేశ్వర్ మార్కండేయ
హైద్రాబాదు. సికింద్రాబాదు. వరంగల్.
ఆటలు: 6-0 మరియు 9-30 గం॥

(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

వ్యవసాయాన్ని శీఘ్రంగా వృద్ధిచేసే యంత్రాలు

మనచేతివృత్తులు:

# పురాతన సంస్కృతికి పట్టుగొమ్మలు

భారతదేశంలోని చేతిపనివారు- నేత, కొయ్యచెక్కడం, బుట్టే బారీ, లోహపు పని, రాతి చెక్కడం, బుట్టల తయారీ ఈ వివిధ వృత్తులలో పనిచేసే శిల్పులూ అనాదిగా తమ పనితనానికి ప్రపంచం అంతటా పేరుపడ్డారు. రకరకాల వస్తువులను తీసుకొని అతడు వాటితో తన పనితనం చూపించాడు. ఏ చేతివృత్తి తీసుకున్నా అందులో అతని నైపుణి పాటలేనిది. అతడు తన పనితనం చూసుకొని గర్విస్తాడు. నిజానికి మన సాంస్కృతిక వారసత్వానికి అతడు కాణాచి వంటివాడు. మెహెంజొదారో, హరప్ప నాగరికతలినిల్లిన తావులలో బంగారంతోను జేగురు మట్టితోను చేసిన సుకుమారమైన విగ్రహాలు, లోలకులు, కంఠహారాలు, గాజులు, ఆటవస్తువులు, పూలసజ్జలు, మృన్మయ పాత్రలు, అద్దకం వస్త్రాలు కూడా అనేకం దొరికాయి. ఈ తావులు మన ప్రాచీన వైభవానికి ఆటపట్టులు.

ఈ నాడు దక్షిణాపథాన శబలవర్ణ వస్త్రాలు, దంతము, కొమ్ము, కొయ్యతో చెక్కిన వస్తువులు, గడ్డి చాపలు, తాటాకు బుట్టలు, కంచుతో పోసిన విగ్రహాలు, రకరకాల సగకట్టు, నిర్మల్. బిద్రి వస్తువులు, రంగురంగుల కొండపల్లి ఆటవస్తువులు, తిరుపతి బొమ్మలుమనకులభిస్తాయి. ఇకప్రాచ్య భారతంలో బెంగాలులో జందాతీ పని చేసిన వస్తువులు రవసెల్లాలు, కృష్ణగర్ మట్టిబొమ్మలు, బరిస్సాలో వెండితో తయారుచేసిన నగిషీ వస్తువులు, నగలు పూరీ వర్ణచిత్రాలు. అస్సాంలో వెదురుతో చేసిన వస్తువులు, కంచు సామగ్రి త్రిపురా, మణిపూర్, అస్సాంలలో రకరకాల రంగులతో అనేక డిజైన్లలో నేయబడిన వస్త్రాలు దొరుకుతాయి.

ఉత్తరాదిన కాశ్మీరు తివాచీలు, దుప్పట్లు, శాలువలు, కొయ్యతోను, కాగితపు గుజ్జుతోను చేసిన వస్తువులు, నగలు విరివిగా తయారు అవుతున్నాయి. పట్టునూలుతోను, పత్తినూలుతోను తయారుచేసిన అద్దకపు వస్త్రాలు, కొయ్యతోను మట్టితోను చేసిన ఆటవస్తువులు, చికన్ బుటేదారీ వస్త్రాలు కాశీ జరిపట్టు వస్త్రాలు, మొరాదాబాద్ ఇత్తడి సామాన్లకు ఉత్తరప్రదేశ్ పేరుపొందింది. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలోశాకాలనుంచి తీసిన వర్ణాలతో చారిత్రకఇతివృత్తాలు చిత్రించిన రకరకాల కలంకారీ అద్దకపువస్త్రాలు దొరుకుతాయి. చాందేరీ, మహేశ్వర్ చీరలు, జయపూర్ దంతపు చెక్కడపు వస్తువులు, లోహసామ్రగ్రి, భోపాలు జరీసంచులు, ఢిల్లీలో దంతంతోను, రాగితోను, ఇత్తడితోను తయారు చేసే సామగ్రి, జరీవస్త్రాలు,ఆగ్రాలో చలువరాతితో తయారుచేసే వస్తువులు ప్రపంచ ప్రఖ్యాతమైనాయి. పశ్చిమ భారతావనిలో సౌరాష్ట్రంలో అనేక చేతయారీ వస్తువులు, సూరత్‌లో వెండినగిషీ వస్తువులు, పూసలు, జరీపట్టు వస్త్రాలు, బొరంగాబాద్‌లో హిమ్రూనేత వస్త్రాలు, పైఠాన్ చీరలు లభిస్తాయి. కొండజాతిప్రాంతాలలో దొరికే చేతయారీ వస్తువులు కూడా పేరెన్నికగన్నాయి. సరళసుందరమైన ఈ వస్తువులలో కళాకారుని వ్యక్తిత్వం ప్రతిఫలిస్తుంది.

### యంత్రయుగం

యంత్రయుగం రావడంతో చేతిపనివారు పెద్ద సవాలును ఎదుర్కోవలసి వచ్చింది. పారిశ్రామిక సమాజములో చేతయారీ వస్తువులు ఫాక్టరీ వస్తువుల పోటీకి తట్టుకోలేక క్రమంగా అదృశ్యం కావడం ప్రారంభించాయి. వృత్తి పనివారు సంఘంలో వచ్చే పరిణామాలను, గిరాకీలో వచ్చేమార్పును గమనించుకుంటూ నూతన పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందవలసి వచ్చింది. ఏకాకిగా ఉన్న వృత్తి పనివారు తగు చైతన్యం ప్రదర్శించి, కాలానుగుణంగా పరివర్తనచెందారు. అయితే ముడిసరుకుల కొరత, అధునాతన విధానాల అవలంబనావశ్యకత, డబ్బుకొరత, ఉమ్మడి సౌకర్యాల కొరత, విక్రయసౌకర్యాల అభావం, సంఘీభావం లేకపోవడం, ఆదాయం తక్కువగా ఉండడం, ఆరోగ్య పరిస్థితులలో పనిచేయవలసి రావడం ఇన్ని సమస్యలను వారు ఎదుర్కోవలసి వస్తోంది.

గిరాకీకి అనుగుణంగా చేతివృత్తులలో మార్పుతేవడం, వ్యక్తిగతంగా తీర్చుకోలేని సమస్యలను పరిష్కరించిపెట్టడం, అఖిలభారత చేతి వృత్తుల మండలి లక్ష్యాలలో ప్రధానమైనవి. దేశం అంతటా అనేక విక్రయశాలలను ఏర్పాటు చేయడం, డిజైను కేంద్రాలను నెలకొల్పడం, అదృశ్యమైన వృత్తుల పునరుద్ధరణకు పైలటు కేంద్రాలను స్థాపించడం. ఇండియాలోను విదేశాలలోను ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, చేతివృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడడం మొదలైన కార్యక్రమాల ద్వారా ఈ మండలి చేతివృత్తులలో పనిచేసే వారికి ఇటీవల ఎంతో తోడ్పడుతూ వచ్చింది.

మూడో ప్రణాళికను 'రూపొందిస్తున్న ఈ సమయంలో వృత్తిపని వారి చిక్కులను ఎలా తొలగదెట్టవచ్చునో ఇంకా ఆలోచించవలసిఉంది. రాగి, తుత్తినాగం, దంతం, అద్దకపురంగులు, పాకింగు కాగితంవంటి సరుకుల కొరతను తీర్చడానికి త్వరలో ప్రయత్నించాలి. కొయ్యను గట్టిపరచడానికీ, వస్త్రాల అద్దకానికి, మట్టివస్తువులను కాల్చి గట్టిపరచడానికి లోహ సామగ్రిని నునుపుచేయడానికీ, లక్క పూతకూ ఉమ్మడి సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిఉంది. వృత్తిపనివారి సరకులను, విధానాలను గురించి పరిశోధనలు, ప్రయోగాలుజరపడానికి ఢిల్లీలో ఒక కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. విదేశీ నిపుణుల సహాయాన్నికూడా సమకూర్చిపెట్టారు. ముఖ్యమైన వృత్తి కేంద్రాలలో విస్తరణ విభాగాలను ఏర్పాటు చేయవలసిఉంది. గిరాకీఉన్న కొత్తరకాల వస్తువులను ఎలా తయారు చేయాలో ఇక్కడ ప్రదర్శించిచూపాలి.

ఇక విక్రయ సౌకర్యాలను శతధా అభివృద్ధి చేయవళసింది; పాత విక్రయశాలలను అభివృద్ధిపరిచి కొత్తవాటిని వివిధప్రాంతాలలో ఏర్పాటుచేయాలి. చేతయారీ వస్తువులను విక్రయించడంలో ఉత్పత్తిదార్లకు, వ్యాపారస్థులకు ఎగుమతిదార్లకు ఇతోధికంగా తోడ్పడాలి. చేతివృత్తుల సహకార సంఘాలను ఏర్పాటుచేసి అభివృద్ధి పరచడానికి ప్రతి రాష్ట్రంలో ఒక చేతివృత్తుల సహకార సలహా సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు మనవృత్తిపని వారికి తగు సూత్రాలను తుణ్ణంగా బోధపరచాలి. పరిశ్రమల ధనసహాయ చట్టాలక్రిందవారికిఇతోధికంగా డబ్బుమదుపు పెట్టాలి. తేలిక సరకులపై విరివిగా ఋణాలు ఇవ్వాలి. వృత్తిపని వారికి గృహ సౌకర్యాలు కల్పించి, వారి పరిస్థితులను అభివృద్ధి పరచాలి.

భారతదేశంలో వృత్తిపనివారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదనడంలో సందేహంలేదు; యాంత్రిక యుగం యొక్క ప్రభావానికి లోనైన విదేశాలలోకూడా అతని వ్యక్తిత్వానికీ అతని పనితనానికీ పరిగణన లభిస్తోంది. అమెరికా చేతివృత్తుల మండలివారు ప్రచురించే "చేతివృత్తుల భవిష్యత్తు"అనే పత్రిక తాలూకు ఇటీవలి సంచికలో ఇలాఉంది: "మన పారిశ్రామిక సంస్కృతి ద్వైధీభావముతో కూడుకొనిఉంది. భారీఎత్తునయంత్రాల ద్వారా వస్తువులను ఉత్పత్తిచేస్తూ ఉండడమువల్ల, వ్యక్తిగతముగా పనితనములో తయారుచేసే వస్తువులకు గిరాకీ ఏర్పడుతోంది. స్త్రీపురుషులకు కావలసిన జీవితావసర వస్తువులన్నిటినీ యంత్రాలు సరఫరా చేస్తున్నాయి. కాగా ఇప్పుడు మానవ హస్తకౌశలముతో తయారయే వస్తువుల కోసము జనము తహతహలాడుతున్నారు."

ప్రభుత్వ వర్గాలలోనేమి, అనధికారవర్గాలలోనేమి ఈనాడు చేతివృత్తుల పట్ల చాలా సానుభూతిఉంది ఆర్థికదృష్ట్యాకూడా మన చేతి వృత్తులకు చాలా ప్రాముఖ్యము ఉంది, అంగబలము, హస్తకౌశలము విస్తారముగాఉండి, పెట్టుబడి కొరతగా ఉన్న ప్రస్తుత పరిస్థితులలో చేతివృత్తులు మన జాతీయ ఆర్థికాభివృద్ధిలో ప్రధాన పాత్రవహించవలసి ఉంది.

### దక్షిణాది విగ్రహాలు

దక్షిణ భారతంలో దేవాలయ నిర్మాణం, ఎంత ప్రాచీనమైన కళాస్థాపత్య శిల్పంకూడా అంతే పురాతనమైనకళ. క్రీ. శ. 2వ శతాబ్దినాటి శిలప్పాధికారం అనే ప్రాచీన తమిళ గ్రంథంలోకూడా దక్షిణ భారతంలోని స్థాపత్య శిల్పకళను గురించిన ప్రస్తావన ఉంది. అతి ప్రాచీనమైన స్థాపత్య శిల్పానికి పల్లవుల కాలంనాటి కంచు విగ్రహాలు అద్భుతమైన నిదర్శనాలు. ఇవి సుమారు క్రీ. శ. 8 వ శతాబ్ది నాటివి.

ఏకశిలా నిర్మితమైన మహాబలిపుర కళాసంపద, కొండలో మలచిన ఎల్లోరా గుహాలయాలు ఎంత సంభ్రమాశ్చర్య జనకాలైనా, అలనాటి స్థపతులు లోహాలలో పోతపోసిన దేవతలయొక్క ఋషులయొక్క రాజుల యొక్క అతిలోక రమణీయమైన విగ్రహాలు యింకా అద్భుతావహమైనవి. ఒక చక్కని దక్షిణాది కంచు విగ్రహం ఉందంటే అందులో సర్వకళానైపుణి మూర్తియై ఉంటుంది. సాంకేతికనైపుణిక, సంప్రదాయానికీ, ఆధ్యాత్మిక దృష్టికీ అది నిలయం.

ఈకళ ఆనువంశికమైనది. తంజాపూర్, మధురై, తిరునల్వేలివంటి నగరాలలో నివసించే కొద్ది కుటుంబాలకు మాత్రమే యిది పరిమితమై ఉంది. నేత్రామృతమే అవసరమైన తంజాపూర్ నటరాజ, తిర్లయివిలగాంరామవంటి శిల్పాలను ప్రపంచానికి ప్రసాదించిన మహాశిల్పుల పేర్లుకూడాయీనాడు విస్మృతిపథంలోపడిపోయాయి.

ఈ పురాతన విగ్రహాలలో కొన్ని ఎంతో అపూర్వ రమణీయమైనవి ఉన్నాయి. ముఖ్యముగా ప్రాచీన చోళకాలంనాటి విగ్రహాలను- 11-13 శతాబ్దాలనాటివి- యీసందర్భములో పేర్కొనవలసి వుంటుంది. దేవాలయాలలో ఆ విగ్రహాలను ప్రత్యక్షముగాచూసి, వాటి ఆధ్యాత్మిక పరిపేషాన్ని సాక్షాత్కరింప చేసుకున్నవారికే వాటి అందం అనుభోక్తవ్యము అవుతుంది. ఆ విగ్రహాల నిర్మాణవిధానం నిర్దుష్టమైనది. వాటి రూపాలు సర్వలక్షణ లక్షితమై సమగ్రమైనవి. వాటి సౌందర్యము కాయికము అవడముకంటే ఆధ్యాత్మికం అవడంసమంజసం. ఈఉత్కర్ష ఊహాజనిత మైనదికాదు. రామణీయకతను చూసి ప్రతిస్పందించగల ప్రతివ్యక్తి,అణువణువునా అనుభవించదగిన ప్రత్యక్ష రసత్వంయిది.

భారతీయ స్థాపత్యశిల్పానికి అంతటికీ ఆదర్శమైన సౌందర్యమే జీవగర్భి. శిల్పశాస్త్రసూత్రాలను మక్కీకి మక్కిగాపాటించడముకంటే భావనాత్మకప్రతిభను వెలార్చడముపై అతని రచనలఉత్కృష్టత ఆధారపడిఉంటుంది.

దక్షిణాది కంచువిగ్రహాలు అందానికి శిల్పానికి ప్రపంచముఅంతటా పేరుపడ్డాయి. రోడిన్, బూర్డెల్, ఎప్‌స్టీన్ ఒకరేమిటి అనేకమంది పాశ్చాత్య స్థపతులు యీవిగ్రహాల లాలిత్యాన్ని, తేజస్సును, సౌందర్యాన్నీ వేనోళ్ళ కొనియాడారు. ప్రపంచములోని మ్యూజియములన్నీ ఒకదానితోనొకటి పోటీ పోటాలుపడి యీవిగ్రహాలను వీలైనన్నిటిని సేకరించాయి. లోస్టన్, న్యూయార్కు, పారిస్, లండన్, బెర్లిన్ మొదలైన నగరాలలో యిటువంటి ఉత్తమ కళాఖండాలనేకము భద్రపరచబడి ఉన్నాయి.

చోళ, చేర, పాండ్య రాజ్యాలకు చెందిన శైవ దేవాలయాలలోని గర్భగుడులలో అరుదైన విలక్షణమైన విగ్రహాలనేకము ఉన్నాయి. తంజాపూరులోని బృహదీశ్వరర్ దేవాలయములోనుకుంభకోణములోని నాగేశ్వరర్ దేవాలయములోను ఉన్న నటరాజ విగ్రహాలు, కొడుముడిలోని కుంచితపాద నటరాజవిగ్రహము, తిల్లైలిలగములోని సీతారాములవిగ్రహాలు వేదారణ్యములోని కల్యాణ సుందర మూర్తివిగ్రహము, గంగైకొండ చోళపురం, తాతొండమలైటము, నిర్కాంజి వద్ద యిటీవలదొరికిన కంచువిగ్రహాలు చోళరాణి, అన్నపూర్ణ, ఇవి స్థాపత్య శిల్పానికే నకుకటాయమానమైనవి. ప్రస్తుతముకొలంబోమ్యూజియములో ఉన్న నలుగురు శైవభక్తుల విగ్రహాలు భారతదేశము వెలుపల దొరికిన ఉత్తమ కళాఖండాలకు మచ్చుతునకలు.

—శ్రీ జి. వెంకటాచలం

## రేడియో కార్యక్రమం

### హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

9 డిసెంబరు బుధవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.కి), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 మారెళ్ళ కేశవరావు: వయొలిన్, 7-45సంగీతశిక్షణ, 8-00 ఆం. వా, 8-15 హిం.వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి కేలే),1-00మహిళా సమాజం స్త్రీలకు మనలోమాట: మనడుస్తులు, అలంకారాలకు ఎక్కువఖర్చు పెట్టలేదా? ప్రసంగం ఈపాట వినండి చంద్రికళాడైరీ మంగళం, 1-30ఎస్. రాజశబ్దుఖం, 1-50 తె.వా, 2-00 శాస్త్రీయ సంగీతం(కే), 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థికశాస్త్రము: వివిధ వ్యాపార సంస్థల నిర్మాణము ప్రసంగము హిందీ పాఠము: ఎస్.వి.శివరామశర్మ బృంద గానము, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూపద్య పఠనం7-00తెవా7-15ఆదాన్ ప్రదాన్ మలయాళంమే రామకథ: కేరళవర్మ కృత్ రామాయణ్ ప్రసంగం (హిందీ) ఎ.చంద్రహాసన్, 7-30 వార్తావాహిని 7-40 విరామ సంగీతం (కే), 7-45 క్రీడా సమీక్ష (ఉర్దూ), 7-55 విరామ సంగీతం (కే), 8-00 యజ్ఞశీల నాటిక మలయాళమాతృక. పి. కె. నాయర్, 8-30 ఢిల్లీనుండి కేలే, 8-50 సుగమ్ సంగీత్ (ఎ.కి), 9-00 ఆం.వా, 9-15 ఉ.వా, 9-30 మాధవరావ్ పోత్దార్, 9-45 శర్మిష్ఠ సంగీత రూపకరచన: దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి సంగీతం: పి. విశ్వనాథం, 10-45 వాతావరణ సూచన,ప్రసార సమాప్తి.

### హైద్రాబాదు-బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 ఎస్. రాజశబ్దుఖం, 2-50 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, దినం దినము: ప్రాజెక్టు భూముల సేద్యం రామాయణ కథలు పురాణ కాలక్షేపం, ప్రకటనలు, ధరలు వాతావరణం, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? పాలకేంద్రం సూచనలు, 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్ (మువిజయవాడనుండి కేలే), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-45వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, వాద్యసంగీతము 6-40 భక్తిరంజని. (హైద్రాబాద్ నుండి కేలే), 7-00 తె.వా, 7-15 మారెళ్ళ కేశవరావు, వయొలిన్ హైద్రాబాద్‌నుండి కేలే,7-45 సంగీతశిక్షణ, 8-00ఆం.వా, 8-15 హిం.వా, 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, ఏమిటి సమాచారం? పాటలు (కే), 1-00 మహిళాసమాజం,స్త్రీలకు (హైదరాబాద్‌నుండి కేలే). 1-30 ఎం,ఎస్. సుబ్బులక్ష్మి (కే), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు(హైదరాబాద్‌నుండి కేలే),4-15 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వార్తావాహిని హైద్రాబాద్‌నుండి కేలే, 7-40 లలిత సంగీతం:ముదపాక గంగాధరం, 8 00 కేలే), 10-30 వాతావరణ సూచన, 'యజ్ఞశీల' నాటిక (హైదరాబాదు ప్రసార సమాప్తి.

బొంబాయి ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ అధ్యక్షు ఎన్నిక

బొంబాయి, డిసెం 7

ప్రముఖ వ్యాపారస్తుడు, కాంగ్రెసు నాయకుడునగు శ్రీ రతీలాల్ ఎం. గాంధి బొంబాయి ప్రాంతీయ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడుగాఎన్నుకోబడినాడు. యీ సమావేశంలోనే మొత్తం కార్యవర్గములోని 18 మంది లో 12 మంది ఎన్నుకోబడినారు.

ఈసమావేశానికిహాజరయిన కేంద్ర ఆహారమంత్రి శ్రీ ఎస్.కె. పాటిల్ ద్విభాషా బొంబాయిరాష్ట్రనిర్మాణానికి నిరసనగా కాంగ్రెసునుండి వైదొలగిన వారంతా ఇప్పుడు బొంబాయి విభజనకు కాంగ్రెసుకార్యవర్గం ఆమోదించినందున తిరిగి కాంగ్రెసులోచేరాల్సిందిగా కోరారు.

హైద్రాబాద్ జిల్లా హిందీ ప్రచారకమండలి

హైద్రాబాద్, డిసెం 7

హైద్రాబాద్ జిల్లా హిందీ ప్రచారక మండలి సాధారణ సభ్యుల సమావేశం నవంబర్ 25 న మండలి ఉపాధ్యక్షులు శ్రీ మగనూదన్ చతుర్వేదీ అధ్యక్షతను జరిగినది సమావేశమునకు 80 మంది ప్రచారకులు హాజరైరి. మండలి కార్యదర్శి శ్రీ లేబూరి బలరామిరెడ్డి మండలి స్థాపించబడినప్పటి నుండీ జరిగిన మండలి కార్యకలాపాలను వివరించారు. అనంతరం జిల్లా మండలినుండి దక్షిణ భారత హిందీ ప్రచారసభ-ఆంధ్రకు ప్రతినిధులఎన్నిక జరిగినది శ్రీయుతులు ఆర్.వినాయకరావు, ఆడుసుమిల్లికృష్ణమూర్తి,రామగోపాల శర్మ, యస్.వి. శివరామశర్మ, చంద్రశేఖర శాస్త్రి ప్రతినిధులుగా ఎన్నుకోబడిరి.

రుద్రవరం, ఆళ్ళగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులకు సన్మానం

ఆళ్ళగడ్డ, డిసెం 8

రుద్రవరం పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ యర్రగుడి దిన్నె తిమ్మారెడ్డి, ఆళ్ళగడ్డ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ పి. పుల్లారెడ్డి గౌరవార్థమై హిందీ ప్రేమీ మండలి, పట్టణ అభివృద్ధి సంఘం, పద్మంగ సహకార సంఘము, తాలూకా భారత్ సేవక్ సమాజ్, మల్లారెడ్డి వేదనగర్ నివాసీ ఈర గృహనిర్మాణ సంఘంవారు ఈమధ్య సన్మానము చేశారు. ఈ సమావేశానికి శ్రీ సి.పి. తిమ్మారెడ్డి (ఎం.ఎల్.ఏ.) అధ్యక్షతవహించారు. శ్రీయుతులు కె.ఆర్. వెంకటాద్రిరావు, తొమ్మండ్రు లక్ష్మయ్య, ఎ. వెంకటస్వామి మాట్లాడారు శ్రీ కె. చిన్న వెంకటసుబ్బయ్యవందన సమర్పణం చేశారు. (మా.వి)

గోసవీడులో హరిజన, ఎరుకల కాలనీల శంకుస్థాపన

హైద్రాబాద్, డిసెం 7

ఆంధ్రప్రదేశ్ హరిజన సేవకసంఘం ప్రయత్నము ఫలితముగా ప్రభుత్వము 1959-60 సంవత్సరములో కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గోసవీడుగ్రామములోని హరిజనులకు 15, ఎరుకల వారికి 10 ఇండ్లు కట్టుకొనుటకుడబ్బు మంజూరుచేసినది.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవాన (డిసెంబరు 3) ఎరుకల వారికాలనీ శ్రీ మురుకుంట్ల వెంకటప్పయ్యచే, హరిజనుల కాలనీ శ్రీ కొత్త రామచంద్రయ్యచే శంకుస్థాపన కావింపబడినది.


## వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం 4890

హైద్రాబాద్, డిసెం 7

| | |
|---|---|
| బంగారం | 123-12-0 |
| అశోక్ చిపు | 124-0-0 |
| నవరను | 81-0-0 |
| వెండి (తు॥ 100 కి) | 206-0-0 |
| చిల్లర తు 1 కి రు. | 2-1-6 |


| | | |
|---|---|---|
| పసుపు | 115-0-0 | 130-0-0 |
| ఉల్లిగడ్డ | 18-0-0 | 23-0-0 |
| చింతపండు కొ॥ | 150-0-0 | 210-0-0 |
| తెల్లనువ్వులు | 94-0-0 | 100-0-0 |
| నల్లజీలకర్ర | 40-0-0 | 42-0-0 |
| పెద్ద కందిపప్పు | 80-0-0 | 85-0-0 |
| చిన్న కందిపప్పు | 64-0-0 | 72-0-0 |
| సెనగపప్పు | 49-0-0 | 50-0-0 |
| పెసరపప్పు | 68-0-0 | 70-0-0 |
| మినుపపప్పు | 69-0-0 | 71-0-0 |
| నల్లవులవలు | | |
| ఆముదాలు | | |
| లంకపిండి | 56-0-0 | 57-0-0 |
| ఇలాతికాయ చి॥ | 63-0-0 | 66-0-0 |
| యెర్రనువ్వులు | 92-0-0 | 93-0-0 |
| యెర్ర బొబ్బర్లు | 44-0-0 | 45-0-0 |

(12 శేర్లమణుగు

| | | |
|---|---|---|
| అల్లం | 6-0-0 | 6-8-0 |
| యెల్లిగడ్డ | 9-0-0 | 12-0-0 |
| పల్కునూనె | 16-13-0 | 16-14-0 |
| ఆలుగడ్డలు | 4-0-0 | 4-8-0 |


8 వ సంయుక్త వారం!

సాహితి ఆర్టు ప్రొడక్షన్స్

## బండరాముడు

(తెలుగు)

సెలక్టు - బొల్లారం. ప్రభాత్ - నిజామాబాదు.

తదుపరిమార్పు: రీగల్ - హైద్రాబాద్. రాహత్ - హైద్రాబాద్.

భారత్ - మహబూబ్‌నగర్.

(Nima) పూర్ణ విడుదల

## హరిజనసేవా సంఘం కృషిపట్ల అసంతృప్తి

అంబేద్కర్ వర్ధంతి సభలో శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి విమర్శ

హైద్రాబాద్, డిసెం 7

భారత రాజ్యాంగ ప్రధానశిల్పి, వెనుకబడిన జాతుల నాయకుడు అనుడా॥ బి. ఆర్. అంబేద్కర్ తృతీయ వర్ధంతి సందర్భంగా నిన్న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంస్థవారు కార్యక్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన సమావేశం ప్రకాశం హాలులో జరిపారు. శ్రీ స్వర్ణ కేమయ్య (ఎం-ఎల్-ఏ) స్వాగతోపన్యాసమిచ్చారు.

మంత్రి శ్రీ సంజీవయ్య తన అధ్యక్షోపన్యాసమందు డా॥ అంబేద్కర్ ఆ దేశాన్ని పాటించాలని ఉద్బోధించారు. విజ్ఞానం సంపాదించాలనీ, సంఘటితం కావాలనీ ఆందోళన జరపాలనీ ఆయన వెనుకబడిన తరగతులకు సందేశమిచ్చారనీ ఆక్రమాన్ని మనం అనుసరించాలనీ శ్రీ సంజీవయ్య కోరారు.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ ఎన్ని ఉపన్యాసాలైనా ఎన్ని సమావేశాలైనా వెనుకబడిన తరగతుల పరిస్థితుల్ని మార్చకపోతే అవి సమస్యను పరిష్కరించగల విధానమనీ ప్రస్తావించారు. నిజంగా వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం వహించి వారికోసం పోరాడిన ధీరుడు అంబేద్కర్ మాత్రమేనంటూ మహాత్ముడుకూడా వారిజనోద్ధరణను కొంత అభిప్రాయంతోనే చేపట్టాడన్నారు. హరిజన హాస్టళ్ళను ప్రభుత్వం చేపట్టాలనుకొనే పద్ధతి సరికాదనీ ఎక్కడైనా లోపాలుంటే వాటిని మాత్రం సరిదిద్దడం అవసరమనీ ఆయన సూచించారు. హరిజనసేవా సంఘం పేరుతో జరుగుతున్న కృషిపట్ల ఆయన అసంతృప్తి వెల్లడించి ఆ సంఘాన్ని రద్దుచేసి గ్రాంట్లు స్కాలర్ షిప్పులరూపంలో దానిక్రింద హెచ్చించే ధనాన్ని వెచ్చించడం సబబుగా ఉండగలదన్నారు. గ్రామాలు విడిచిపుచ్చివచ్చి కొత్త వాతావరణానికి పట్నాల్లో కూర్చొని అలవాట్లు మార్చుకున్న వారినికూడా తాను వెనుకబడిన తరగతులుగా గమనించడం భావ్యమనుకోడంలేదనీ నిజంగా గ్రామాల్లో మాత్రం అవర్ణ, సవర్ణ భేదాలు ఎంతమాత్రం తగ్గలేదనీ ఆయన ప్రస్తావించారు.

శ్రీయుతులు డి. ఆర్. కుసుమ, నక్కా చినవెంకయ్య, ఐ. చెంచయ్య ప్రభృతులుకూడా ప్రసంగించారు. శ్రీ బి. తారకం ప్రార్థనతో ప్రారంభమైన యీ సమావేశం గీతావళి, విజయవాడ మోడరన్ కల్చరల్ అమెచూర్స్ ప్రదర్శించిన "జన్మహక్కు" నాటకంతో ముగిసింది.

శ్రీ స్వర్గీయ డా॥ బి. ఆర్. అంబేద్కర్ మూడవ వర్ధంతి రేవతీ దినమైన రామ్‌దేవగూడ ఖిలా గోలకొండ వార్డు దళిత జాతీయసంఘ పక్షమున సభ జరుపబడినది. ఈ సభకు శ్రీ బి. యంరాజ్ (హైద్రాబాద్ నగర దళిత జాతీయసంఘ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. శ్రీనివాస్, శ్రీ పంటి దాస్ ఉపన్యాసము చేసిరి.

(మా-వి)

## దుర్గాపూర్ ఉక్కుకర్మాగారానికి సాంకేతిక సిబ్బంది

సర్దారు స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 7

"దుర్గాపూర్ ఉక్కు కర్మాగారములో ప్రథమఘట్టం ఈ నెలలో పూర్తి అవుతుంది. ప్రస్తుతం నియమితమై ఉన్న భారతీయ సిబ్బందికాక, ప్రారంభదశలలో నియామకాలు నిర్వహణకు సుమారు 80 మంది విదేశీ సాంకేతికులు అవసరం అవుతారనిఅంచనా వేయబడింది" అని ఉక్కు, గనులు, ఇంధనమంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ లోకసభలో శ్రీ మొరార్కా అడిగిన ప్రశ్నకు లిఖితంగాజవాబిస్తూచెప్పారు. అర్హులైనసీనియర్ భారతీయోద్యోగులుఅత్యధికసంఖ్యలోనున్నప్పుడు సాంకేతికులను బ్రిటన్ నుంచి తప్పించికోర్టికాలంపాటు ఫ్యాక్టరీలో నియమించడము అవసరమని భావించబడింది. ఇందునిమిత్తము హిందూస్తాన్ స్టీల్ డైరెక్టరు ఆర్థికం శ్రీ ఎన్. సి దేబ్‌ను 1959 జూలైలో బ్రిటనుకు పంపించడము జరిగింది.

లండనులోని మెస్సర్స్ ఇంటర్నేషనల్ కన్సల్టింగు కంపెనీ కన్సల్టింగు ఇంజనీరులు, కొలంబో ప్రణాళికక్రింద శిక్షణనిమిత్తము బ్రిటను వెళ్ళిఉన్న దుర్గాపూర్ ఉక్కు యంత్రాగారము తాలూకు ముగ్గురు భారతీయ సీనియర్ డిపార్టుమెంటు సూపర్వైజర్లు ఈ సాంకేతికుల సమీకరణలో ఆయనకు తోడ్పడ్డారు.

వారివారి ఉద్యోగ నిబంధనలను షరతులను బ్రిటనులోనే చర్చించి నిర్ణయించవలసి ఉన్నందున శ్రీ దేబ్‌ను సాంకేతికుల సమీకరణకోసం ఆ దేశానికి పంపించవలసి వచ్చినది.

ఆయన కృషిఫలితంగా దుర్గాపూర్ యంత్రాగారానికి ఒక జనరల్ సూపర్వైజరును ఎంచుకోవడమేగాక, అప్పుడే 51 మంది సాంకేతికులను కూడా సమీకరించడము జరిగింది. మరికొందరు బ్రిటిష్ సాంకేతికులను సమీకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ దేబ్‌కు తోడ్పడిన ఆఫీసర్లకు బ్రిటనులో ప్రయాణభత్యం క్రింద 100 పౌన్లు, బ్రిటనుకు శ్రీదేబ్ ప్రయాణము మొదలయిన వాటికింద 9,800 రూ. లు ఖర్చుగా ఆమోదించబడింది.

## హిందీని రాజభాష అనాలి

బొంబాయి, డిసెం 7

హిందీని రాష్ట్రభాష (జాతీయ భాష) అనడం సబబుకాదనీ రాజభాష అనాలనీ బొంబాయి వైద్యశాఖ డిప్యూటీ మంత్రి డా॥ ఎన్. ఎస్. కైలాస్ అభిప్రాయం వెల్లడించారు.

ఉత్తర బొంబాయికి చెందిన మతుంగా ప్రాంతపు రాష్ట్రభాషా ప్రచారసభ 8వ వార్షికోత్సవాల్లో మాట్లాడుతూ ఆయన యీ అభిప్రాయం తెలిపారు.

అలాగే రాష్ట్రాల్లో అధికార భాషలుగా గుర్తింపబడినవన్నీ కూడా రాజభాషలుగా పేర్కొనబడాలని ఆయన అన్నారు.

(మా-వి)

# లేఖావళి

### దశమాంధ్రాభ్యుదయోత్సవ "తెలుగు వక్తృత్వ పోటీ"

ఆర్యా!

దశమి ఆంధ్రాభ్యుదయోత్సవముల సందర్భముగా తెలుగు వక్తృత్వ పోటీ "లా కళాశాల" ఆవరణంలో 5వతేదీ సాయంకాలము 5 గంటలకు నిర్వహింపబడునని పోటీదారులకు తెలియజేయటం జరిగింది. కానీ, జరిగింది. నిజాం కళాశాలలో ఆ జరిగిన ప్రదేశంకూడా అంత అనుకూలమైనదిగా లేదు. చలిబాధ విపరీతంగా ఉంది. పోటీ నిర్వహించే ప్రదేశమునకు పోటీదారులకు సుమారు ఒక ఫర్లాంగు దూరము వుంటుంది. పోటీదారులున్న ప్రదేశం "నిజాం కళాల స్టేడియం" సాయంత్రము 5గంటలకు ప్రారంభించవలసిన పోటీ 6-30 గంటలకు నిర్వహించడముతో చాలమంది వక్తలు తిరిగివెళ్ళడము జరిగింది.

ఈ వక్తృత్వ పోటీలో గమనించవలసిన విషయం ఒకటి వుంది. కళాశాల వక్తృత్వ పోటీ అన్నారు. ఆ కళాశాలల్లో "యింజనీరింగు, వైద్య, లా" కళాశాలల విద్యార్థులనుగూడా కలిపి ఒకటిగానే పోటీ నిర్వహించడం సమంజసమైన విషయముకాదు. ఆ మూడు కళాశాలల్లో చాలమంది పట్టభద్రులై వృత్తివిద్య నభ్యసించుచున్నవారే. వారితో ప్రస్తుతము కళాశాలలో చదువుచున్న వారికి పోటీ జరపడముకంటే, "యింజనీరింగు వైద్య, లా" కళాశాలలవిద్యార్థులను ఒక జట్టుగాను, మిగిలిన కళాశాలల విద్యార్థులను మిరొక జట్టుగాను విడదీసి పోటీలు నిర్వహించడం ఎంతైనా మంచిది.

బహుమతులు పంచడములో కూడ గమనించవలసిన విషయం మరొకటి ఉంది. ప్రథమ, ద్వితీయ బహుమతులను మార్కులను బట్టియు, తృతీయ బహుమతి "విద్యార్థిని"ల్లో ఎవరికెక్కువ మార్కులు వస్తే వారికి ఇవ్వడము ప్రజా సమ్మతమయిన విషయం గాదు. అట్లుచేయడము వల్ల తృతీయ బహుమతిపొందే విద్యార్థికి అన్యాయం చేసినట్లు అవుతుంది. కాబట్టి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మార్కులను బట్టియు నాలవ బహుమతిని "కన్సోలేషను ప్రైజ్" గానో "స్పెషల్ ప్రైజ్"గానో మార్కులను బట్టి విద్యార్థినుల్లో ఒకరికి యివ్వడము ఎంతయినా హర్షించదగ్గ సంగతి. కాన పైన తెల్పిన రెండు విషయాలలోని యథార్థాన్ని గ్రహించి ఇకముందైనా పాటిస్తారని ఆశించుచున్నాను.

ఇట్లు

"ఒక వక్త"

హైద్రాబాదు | ది- 7- 12-59

## శ్రీమతి డి. మంగళాంబ

హైద్రాబాద్, డిసెం 7

ఇటీవలనే హైద్రాబాద్‌కు ట్రాన్స్ఫర్ అయివచ్చిన ఆరవనగర మేజిస్ట్రేట్ శ్రీమతి డి. మంగళాంబ సాక్ష్యుల సాక్ష్యాన్ని ఇంగ్లీషులో వ్రాసుకోవడానికి అనుమతించబడినారు.

## సహాయ వైమానిక దళ చోదకులకు అర్హతా పతకాలు

రక్షణమంత్రిచే బహూకరణ

న్యూఢిల్లీ, డిసెం 7

సహాయ వైమానిక దళానికిచెందిన 51వ సహాయక జట్లు తాలూకు విద్యార్థి చోదకులు, సాంకేతిక వైమానిక సిబ్బందికి వీడ్కోలు యిచ్చే సందర్భములో డిసెంబరు 5న సైనికకవాతు ప్రదర్శనం జరిగింది. రక్షణ మంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ సైనిక వందనాన్ని స్వీకరించి వైమానిక శిక్షణ ముగించినపట్టభద్రులకుఅర్హతా పతకాలను బహూకరించారు. క్రిందటి నెల మొదట్లో ప్రారంభమయిన వార్షిక శిక్షణ శిబిరములో 28 రోజుల శిక్షణకూడ అదేరోజున పూర్తయింది.

సహాయ వైమానిక దళం పౌర సిబ్బందీ చేత నిర్వహించబడుతున్నది. దానికి పౌరుల వైమానిక దళం అని పేరు. ఆ దళములోని చోదకులు, సాంకేతిక సిబ్బందీ తమ పౌర వృత్తులను నిర్వహిస్తూనే వారంలో ఆఖరురోజున, సెలవు దినాలలోనూ, తీరిక సమయాలలోనూ, శిక్షణ పొందుతారు.

## శారీరక మానసిక వికలులకు విద్యాశిక్షణ

కేంద్రప్రభుత్వం ఆర్థికసహాయం

న్యూఢిల్లీ, డిసెం 7

శారీరకముగాను మానసికముగాను వికలులైన వారి విద్యాశిక్షణల కోసం కృషిచేసే స్వచ్ఛంద సంస్థలు వారి కోసము ప్రత్యేక సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి రూపొందించిన పథకాలనిర్వహణకుగానుఆర్థికసహాయము నిమిత్తం. 1959 డిసెంబరు 31 లోగా దరఖాస్తులను పంపాలని భారత ప్రభుత్వం కోరడానికి నిర్ణయించింది.

ఎలాంటి పథకాలకు సంబంధించి దరఖాస్తులు పంపవచ్చునో వాటిని ప్రాధాన్య క్రమము ప్రకారము దిగువ పొందుపరచడము అయింది:-

1. వికలాంగులైన బాలలకు విద్యా సంస్థలు, 2. వికలాంగులైన వయోజనులకు శిక్షణ సంస్థలు, 3. మందబుద్ధులైన పిల్లలకు పాఠశాలలు, 4. వయోజనులైన చెవిటి వారికి శిక్షణ సంస్థలు, 5. చెవిటి పిల్లలకు పాఠశాలలు, 6. అంధ వయోజనులకు శిక్షణ సంస్థలు, 7. అంధ బాలలకు పాఠశాలలు, 8. చెవిటి వారికి చికిత్సా కేంద్రాల స్థాపన.

దరఖాస్తు ఫారాలను ఇతర వివరాలను ఈ క్రింది చిరునామానుంచి తెప్పించుకోవచ్చును:- డిప్యూటీ ఎడ్యుకేషనల్ అడ్వయిజర్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా, సోషల్ వెల్ఫేర్ డివిజన్, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ. దరఖాస్తు ఫారాల తాలూకు నాలుగు ప్రతులను పూర్తిచేసి, అవసరమైన డాక్యుమెంట్లతోసహా డిసెంబరు 31 లోగా విద్యామంత్రిత్వశాఖకు అందజేయాలి. అవసరమైన డాక్యుమెంట్లతోసహా ఒక దరఖాస్తు ఫారం ప్రతిని రాష్ట్రప్రభుత్వానికి కూడా పంపాలి.

## రక్తపుపోటు చికిత్సకు నూతన ఔషధం

వెల్‌కమ్ ఫౌండేషన్ తయారీ

లండన్, డిసెం 7

రక్తపు పోటు చికిత్సలో బాగా ఉపయోగించగల ఒక నూతన ఔషధాన్ని, ప్రసిద్ధ బ్రిటిష్ వైద్య పరిశోధన సంస్థ అయిన వెల్‌కమ్ ఫౌండేషన్‌లోని శాస్త్రవేత్తలు తయారు చేశారు. ఈ వ్యాధి చికిత్సకై ఇప్పటి వరకు ఉపయోగించబడుతున్న మందులన్నిటికంటే ఇది ఎంతో మెరుగైనదని చెప్పబడుతున్నది. ప్రపంచమంతటా వైద్యకేంద్రాలలో ప్రస్తుతం దీనిమీద ప్రయోగాలు జరుగుతున్నాయి. రక్తపోటు చికిత్సలో ఇది చాల సంతృప్తికరముగా పనిచేస్తున్నదని ఇప్పటివరకు వచ్చిన నివేదికలు తెలియ జేస్తున్నాయి. ఈ నూతన ఔషధాన్ని "డారెన్‌థిన్" అంటారు.

ఈ వ్యాధి చికిత్సకై ప్రస్తుతంవాడకములో ఉన్న మందుల మాదిరిగా, కొత్త ఔషధాన్నుంచి "ప్రక్క చెడు ఫలితాలేమీ" లేవని చెప్పబడుతున్నది. వ్యాధి చికిత్సను ఆరంభ దశలోనే ప్రారంభించటము ఇప్పుడున్న మందులతో ఆచరణ సాధ్యము కావటం లేదు. అయితే కొత్త ఔషధంతో ఇది సాధ్యమవుతుంది.

## యువజనోత్సవానికి ప్రసాద్, నెహ్రూ సందేశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 7

నేడు మైసూరులో ప్రారంభమవుతున్న ఆరవ అంతర విశ్వవిద్యాలయ యువజనోత్సవ విజయాన్ని కోరుతూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధానినెహ్రూ సందేశాలు పంపారు. దేశంయొక్క శక్తిసామర్థ్యాలకు యువకులు చిహ్నమనీ భావిభారత పౌరులు తమ విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలనీ రాష్ట్రపతి కోరారు. నిర్మిత మౌతున్న నవభారత దేశంలో యువతీ యువకులు ముఖ్య పాత్రను నిర్వహించవలసి ఉంటుందని నెహ్రూ వివరించారు. అట్టి బాధ్యతా నిర్వహణకు విశాల దృక్పథాన్ని అలవర్చుకొని సుశిక్షణను బడయడం అవసరమన్నారు.

## భారత దేశంలోని పాకిస్తాన్ హైకమీషనరు

న్యూఢిల్లీ, డిసెం 7

భారత దేశములో పాకిస్తాన్ హైకమీషనరుగా డాక్టర్ ఒమార్ హయాత్ స్థానంలో శ్రీ ఎ.కె. బ్రోహి, నియమించబడ్డారని భారత ప్రభుత్వ విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

## అర్జెన్‌టీనాలో భారతరాయబారి

న్యూఢిల్లీ, డిసెం 7

అర్జెన్‌టీనాకు భారత రాయబారిగా నియమితులైన శ్రీ పి.అచ్యుత మీనన్ డిసెంబరు 2వ తేదీన అర్జెన్‌టీనా అధ్యక్షుడు, శ్రీ ఆర్టురో ఫ్రాండీజీకి తమ అధికార నియామక పత్రాలను సమర్పించారు.

## సైన్యంలో ఉద్యోగాలు

హెచ్చుమంది సైనికవిద్యార్థులకు అవకాశాలు

న్యూఢిల్లీ, డిసెం 7

సైనికోద్యోగాలను స్వీకరించదలచిన సైనిక విద్యార్థిదళ సభ్యులకు మరింత ఉన్నతస్థాయి శిక్షణ గరపడానికి అనువుగా వివిధ రాష్ట్రాలలో 16 ఆఫీసర్ల ట్రెయినింగ్ యూనిట్లను నెలకొల్పాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. సైనికోద్యోగాలలోనికి ఎన్.సి.సి. శిక్షణ పొందిన వారిని ఇతోధికంగా నియమించడం నానాటికీ వృద్ధి పొందుతున్నందున సైన్యంలోని కమిషన్‌డ్ పదవులకు ఎన్.సి.సి. శిక్షణ పొందిన వారిని 10—15 శాతంవరకు తీసుకోవాలని కూడా నిర్ణయించబడినది. కమిషన్‌డ్ ఉద్యోగాలకుపూర్వం యిచ్చే శిక్షణను 18 మాసాల నుంచి ఒక సంవత్సరానికి తగ్గించాలని నిర్ణయించబడింది. ఆఫీసర్ల ట్రెయినింగ్ యూనిట్‌లో ఇచ్చిన ఉన్నతస్థాయి శిక్షణ కారణంగా భారత సైనిక పరిషత్తులో శిక్షణ కాలాన్నికూడాకొంతవరకు తగ్గించడానికివీలవుతూఉన్నది.

మొదటి ఆఫీసర్ల ట్రెయినింగ్ యూనిట్ ఉత్తర ప్రదేశ్‌లో ప్రారంభించబడింది. దీని లో విద్యార్థులను చేర్చుకొనే కార్యక్రమము అప్పుడే ప్రారంభమయింది కూడా. వీటిలో కవచదళము, ఫిరంగిదళము, ఇంజనీర్లు సిగ్నల్స్, పదాతిదళం, వైద్య దళం ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగు దళాలుంటాయి. సైన్యంలో కమిషన్డు ఉద్యోగాలను స్వీకరించదలచిన వివిధ వర్గాలకు చెందిన విద్యార్థులను చేర్చుకోవలసిన విధానాన్నికూడాప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో చేరదలచిన విద్యార్థులు రిగ్యులర్ సర్వీసులో కాని ప్రాంతీయ సైన్యంలోకాని ఆఫీసర్ల రిజర్వులోకాని చేరవలసిందిగా కోరబడతారు. బి. ఎ. ఎస్. బి. ఎఫ్. ఎస్. పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి వీటిలో చేరవలెననే పట్టింపు లేదు. ఇందులో చేరేవారికి ఉన్నతస్థాయి శిక్షణలను తీవ్రంగా గరపుతారు. దానికిపోటా 6 వారాలపాటు వార్షిక శిక్షణ శిబిరాలకు పంపుతారు. మూడవ సంవత్సరంలో వీరు "సి స్పెషల్ సర్టిఫికేటు పరీక్షలో ఉత్తీర్ణులు కావలసివుంటుంది. ఈ సర్టిఫికేటు కలిగిఉండి పట్టభద్రులయిన వారికే భారతీయ సయినిక అకాడమీలో ప్రవేశం ఉంటుంది. వీరిలో 75 మంది ప్రజ్ఞావంతులను భారతసయినిక పరిషత్తుకు పంపుతారు మిగిలిన వారిని వైద్య దళంలోనూ నౌకావైమానిక దళాలలో సాంకేతిక విభాగాలలోనూ మిగతావారిని ప్రాంతీయ సయిన్యంలోనూ ఆఫీసర్ల రిజర్వులలోనూ నియమిస్తారు.

## మనసైన్యంపైకొత్తగా పెద్దబాధ్యత పడింది

పతాకదినోత్సవ సందేశంలో నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 7

నేడు దేశమంతా జరుగుతున్న పతాక దినోత్సవ సందర్భంగా ప్రధాని నెహ్రూ ఒక సందేశాన్నిస్తూ యీపటి సైనికదళ పతాకోత్సవానికి ప్రజలు కూడా బాగా సహకరించగలరని ఆశిస్తున్నానన్నారు. మన సైనికదళంపై కొత్తగా గురుతరమైన బాధ్యతలు పడినవన్నారు.

మామూలు పనులుగాక సైన్యం వరదలు మున్నగు సంకటాలలో చాల సహాయంచేశారు.

పతాకోత్సవ నిధికి విరాళాలిచ్చి మన ప్రజలు సైనికదళ సేవల్ని ప్రశంసించగలరని ఆశిస్తున్నానని నెహ్రూ అన్నారు.

### ఎన్.సి.సి. దినోత్సవం

నేడు దేశమంతా ఎన్.సి.సి. దినోత్సవం జరిగింది. హైద్రాబాద్, సిమ్లా, మద్రాసు, బొంబాయి, కటక్, త్రివేంద్రం, ఇండోర్ మున్నగు రాష్ట్ర కేంద్రాలలోనేగాక బికనీర్, అకోలా మున్నగు జిల్లా కేంద్రాలలో కూడా ఎన్. సి. సి. ఉత్సవాల సందర్భంగా పెరేడ్లు నిర్వహించబడినవి. ఆయా రాష్ట్రాల గవర్నర్లులేక యితరనాయకులు పెరేడ్ వందనాన్ని స్వీకరించడం జరిగింది.

## వ్యవసాయపరిశోధనా స్కీములు

త్రివేంద్రమ్, డిసెంబర్ 7

కేరళ మూడవ ప్రణాళికా ముసాయిదాలో రు. 69 లక్షల వ్యయంతో కూడుకొన్న వ్యవసాయ పరిశోధనా స్కీములు చేర్చబడినవి. ఇవివరిమరియు ఇతర వాణిజ్య పంటలకు సంబంధించినవి.

—|

## ఆర్థిక వ్యవస్థలో రైల్వేల ప్రాధాన్యం

జగజ్జీవనరాం వివరణ

న్యూఢిల్లీ, డిసెం 7

కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగజ్జీవనరాం తన అంతర్జాతీయ రైల్వే కాంగ్రెసు సమితి శాశ్వత కమిషన్ ఆరవ సమావేశంలో ప్రసంగిస్తూ ప్రస్తుతం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో రైల్వేలకు అధిక ప్రాధాన్యం ఉందన్నారు. ఇతర రంగాలలో సర్వతోముఖాభివృద్ధివిషయం అలాఉంచి విస్తృతంగా వ్యవసాయాభివృద్ధి, భారీ పరిశ్రమల అభివృద్ధిపట్ల యెక్కువ శ్రద్ధవహించబడుతుందని ఆయనన్నారు.

రైల్వేలు ప్రముఖపాత్ర నిర్వహించని అభివృద్ధిపని ఏదీ దేశంలో జరగడంలేదన్నారు.

### జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలు

హైద్రాబాద్, డిసెంబర్ 7

కలకత్తాలో డిసెంబర్ 23 నుండి జరిగే జాతీయ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో రాష్ట్ర టీముకు ఖుర్షీద్ అలి నాయకత్వము వహిస్తారు.


**10-12-59 గురువారం విడుదల**

చంద్రసేన అచంచల ప్రేమ
ఆంజనేయుని అసమానశక్తి.
బసంత్ పిక్చర్స్

# హనుమాన్ పాతాళ విజయం

(తెలుగు)



(గేవాకలర్ సీనులతో)

తారాగణం:
గిరిజ, మహిపాల్, వి. ఎమ్. వ్యాస్.
దర్శకత్వం:
బాబూభాయి మిస్త్రీ.
సంగీతం:
విజయభాస్కర్.
సంభాషణలు & లిరిక్స్:
శ్రీ శ్రీ.
ఒకేవ్యాయం:
ప్రభాత్
హైద్రాబాద్.
అలంకార్
సికింద్రాబాద్.
రదుపరిమార్పు:
లక్ష్మి
వరంగల్
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.


(మొదటిపేజీ తరువాయి)

వందలవరకు కలదు. ఐక్ విమానం రావడానికి ముందు అంకారానుండి వందమంది వైట్ హౌస్ కరస్పాండెంట్లు ఇక్కడికి వచ్చారు. ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వచ్చిన విమానంలో అతనితోటు డిప్యూటి అండర్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ రాబర్టు మర్ఫీ మేజర్ జాన్ ఐసెన్‌హోవర్ శ్రీమతి జాన్ ఐసెన్‌హోవర్ ప్రసిడెంటు కార్యదర్శి ఇ. స్టీఫెన్స్ ప్రెస్ సెక్రెటరీ జేమ్స్ హాగర్టీ ప్రెసిడెంటు స్వంత పైలట్ మేజర్ జనరల్ హోవార్డు స్నైడర్ మరో ముప్పది తొమ్మిది మంది కలరు. యు. ఎస్. అధ్యక్షుడు ప్రయాణం చేసిన విధిలో రెండు గంటలు ట్రాఫిక్ ఆపబడినది.

## ఆహార పరిస్థితిపై చర్చ

కొత్తఢిల్లీ, డిసెం 7

ప్రస్తుత సమావేశములో లోకసభ దేశ ఆహార పరిస్థితిపై చర్చను జరుపగలదు. వ్యవహారాల సలహా కమిటీ ఆహార పరిస్థితిని చర్చించుటకు ఆరు గంటల వ్యవధిని అలాట్ చేసినది.


## హైద్రాబాద్ పిలుపు

మీ బాధల నివారణకొఱకు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

సంప్రదించండి:

గుండెజబ్బు, నరముల బలహీనత, అజీర్ణవ్యాధులు, నెత్తురు చెడిపోవుట, బోదకాళ్ళు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్ర వ్యాధి మొదలగు దీర్ఘవ్యాధులనిర్మూలనకు-

హైద్రాబాదునందు
ప్రతి నెల 9 వ తేదీ
(సా॥ 3-0 నుండి 7-30 గం॥)
తాజ్‌మహాల్ హోటల్,
కింగ్‌కోఠిరోడ్.
(ఫోన్: 5591)

పై సమయములగమనించి వాసలహాపొందండి.

నిర్ణీతకాలం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు.

NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)



6 వ సంయుక్త వారం!

శ్రీ సారథి
స్టూడియోస్ వారి

# భాగ్య దేవత

(సారథిస్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)

దర్శకుడు:- తాపీచాణక్య.
సంగీతం: వేణు.
తా॥ సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య. రేలంగి బాలయ్య.

దీపక్ మహల్
హైద్రాబాద్.
ప్యారడైజ్
(పర్ కండిషన్డు) సికింద్రాబాద్.
ఆటల సమయాలు:
6-00, 9-30.
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
వరంగల్.
నవయుగ విడుదల.
(Trupix



నేటి రాత్రి నేటి రాత్రి

కుటుంబములకు ఉత్తమ వినోదరస చిత్రము
ఎమ్. ఎ. వి. పిక్చర్స్:-

# * ఆలుమగలు *

(తెలుగు)

తా॥ జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి.

దర్శకత్వం: కృష్ణారావు. సంగీతం: కె. వి. మహాదేవన్. మాటలు, పాటలు: ఆత్రేయ.

ఒకేవ్యాయం:
కమల్ సికింద్రాబాద్ చిత్రా హైద్రాబాద్ రామా వరంగల్
ఆటలు: 6-0 మరియు 9-30 గం॥
—ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

(Trupix)



కొండపలి ఏనుగు బొమ్మ



రూపాయకు పది నయాపైసాలు

ప్రత్యేక తగ్గింపు

1959 డిసెంబరు 5 నుండి 13 వరకు

అయిదవ
హస్తకళల
సప్తాహము

ఆల్ ఇండియా హాండీక్రాఫ్ట్స్ బోర్డు

భారత ప్రభుత్వ శాఖ

DA 59/362


Edited Printed and Published by N. Narotham Reddy M.A for the Golkonda Publications Ltd. at the Golkonda Patrikaprinting Press Hyderabad (AP)